www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO.APTEL/2010/33229

విలేకరులు కావలెను

18సం॥ లుగా వెలువడుతున్న "ఫ్లాష్ ఇండియా" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల, మండలాల వారీగా విలేకరులు కావలెను..

★ ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నంబర్ ★

సెల్ నెంబర్: 9951494039

సంపుటి : 17 | సంచిక : 217 | గురువారం 08.10.2026 | ఎడిటర్ : కొమరాజు శ్రీనివాసులు | పేజీలు : 08 | వెల రూ : 2/-

# 2047 నాటికి వికసిత భారతే లక్ష్యం..

## 25 ఏళ్ల ప్రయాణం.. ప్రజలకే క్రెడిట్ అన్న మోదీ



### 'వీ విల్ డూ ఇట్'.. మోదీ దృఢ సంకల్పం

- 'వికసిత్ భారత్' కోసం మోదీ కొత్త సంకల్పం
- పాతికేళ్ల ప్రజా సేవ.. భవిష్యత్‌పై మోదీ దృష్టి
- 'వీ విల్ డూ ఇట్'.. మోదీ దృఢ సంకల్పం
- 25 ఏళ్ల ప్రయాణం.. ప్రజలకే క్రెడిట్ అన్న మోదీ
- పాలసీ పారాలసిస్ నుంచి రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ వరకు
- ఆత్మనిర్భర్ భారత్ కోసం మోదీ పిలుపు
- 'భారత్ ఎక్కడా తగ్గదు.. ఆగదు' అన్న మోదీ
- సేవా ప్రస్థానం పూర్తి.. భవిష్యత్‌పై ఫోకస్ 03

నేర్చుకోవడంలో నేనెప్పుడూ విద్యార్థిగానే ఆలోచిస్తా

విమర్శలు, విజయాలే తనకు పాఠాలన్న మోదీ

'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్'పై మోదీ ఫోకస్

'భారత్ ఎక్కడా తగ్గదు.. ఆగదు' అన్న మోదీ

సేవా ప్రస్థానం పూర్తి.. భవిష్యత్‌పై ఫోకస్

2047 లక్ష్యంగా.. 'మనం చేసి తీరుతాం









# రాహుల్ గాంధీ అరెస్టు..

## ఈసీ నిర్ణయాలపై ఢిల్లీలో విపక్షాల పోరు

### పోలీసుల అడ్డంకులతో రోడ్డెక్కిన ప్రతిపక్ష ఎంపీలు

### ప్రతిపక్షాల ఆందోళనతో ఢిల్లీలో హైటెన్షన్

- ఈసీపై ఇండియా కూటమి నిరసన.. ఢిల్లీలో ఉద్రిక్తత
- జంతర్ మంతర్‌కు అడ్డుగా పోలీసులు.. విపక్షాల ఆందోళన
- రాహుల్, ప్రియాంక సహా విపక్ష నేతల అరెస్ట్
- ఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపీల ఆందోళన
- ఓటర్ల జాబితా సవరణపై విపక్షాల నిరసన 03
- జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్తత.. నేతల అదుపులోకి
- రోడ్డుపై కూర్చొని ప్రియాంక గాంధీ నిరసన
- పోలీసులు అడ్డుకోవడంతో బస్సుల నుంచి దిగిన ఎంపీలు
- జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ఇండియా కూటమి డిమాండ్
- ఈసీ నిర్ణయాలపై ఢిల్లీలో విపక్షాల పోరు

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి చేపట్టిన నిరసన మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జంతర్ మంతర్ వైపు వెళ్తున్న ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అడ్డుకోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ప్రియాంక సహా పలువురు మహిళా నేతలు, కార్యకర్తలో నేలపై పడుకొని నిరసన తెలిపారు.ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను రద్దు చేయాలని ఇండియా కూటమి డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్లతో బుధవారం జంతర్ మంతర్...

# సీఈసీపై అక్టోబర్ 10న నిరసనకు పిలుపు..

## ఇది సీజేపీ కాదు.. యువత ఉద్యమం

జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్

- అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద నిరసన
- ఓటు హక్కు కోసం యువత ఉద్యమం
- యువత భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందన్న సౌరవ్
- దేశవ్యాప్తంగా ఆందోళనలకు యువత సిద్ధం 05





# విచారణకు సుప్రీంకోర్టు సుముఖత

- 2023 చట్టంపై పిటిషన్లను పరిశీలించనున్న సుప్రీంకోర్టు
- సీఈసీ నియామక చట్టంపై న్యాయపోరాటం
- స్ప్లిట్ తీర్పును రీకాల్ చేయాలంటూ పిటిషన్
- విస్తృత ధర్మాసనంపై సుప్రీంకోర్టులో ఉత్కంఠ
- ఎన్నికల కమిషనర్ల నియామకంపై కీలక విచారణ 05
- సీఈసీ నియామక చట్టంపై సుప్రీం ఫోకస్

# ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ చేయం

## కరెంట్‌పై రాజకీయాలు వద్దు 02

- విద్యుత్ డిమాండ్‌పై భట్టి కీలక వ్యాఖ్యలు
- 19,892 మెగావాట్ల విద్యుత్ డిమాండ్
- కట్స్ లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నాం
- యాదాద్రి పవర్ ప్లాంట్‌పై భట్టి ఫైర్
- యాదాద్రి ప్లాంట్‌తో రూ.40 వేల కోట్ల భారం
- గత ప్రభుత్వ తప్పులపై భట్టి తీవ్ర విమర్శలు
- యాదాద్రి విద్యుత్ ఖర్చుపై భట్టి ప్రశ్నలు

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సరైన బొగ్గు, కోల్ లింకేజీ ప్రణాళిక లేకుండా రాష్ట్రంపై భారీ భారం మోపిందని ఆయన విమర్శించారు. యాదాద్రి ప్లాంట్ విద్యుత్ యూనిట్‌కు రూ.6.60 ఖర్చవుతోందని, ప్రాజెక్టుతో దాదాపు రూ.40 వేల కోట్ల భారం పడిందని ఆరోపించారు.



# పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాను

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌ది చీకటి ఒప్పందం

### ఎస్ఐఆర్ లక్ష్యం అర్హులకు ఓటు హక్కే




- ఓట్ చోరీ పేటెంట్ కాంగ్రెస్‌దే: బండి సంజయ్ 03
- రాజ్యాంగ సంస్థపై దాడి ప్రమాదకరం
- మోదీ సేవలను యువత గుర్తించాలి
- ఈసీ బీజేపీ జేబు సంస్థ కాదు: బండి సంజయ్
- ఎస్ఐఆర్‌పై విపక్షాలకు బండి సంజయ్ కౌంటర్

# మూసీ రివర్‌ఫ్రంట్ కు భారీ నిధులు

## 2.5 కి.మీ ఆరు లేన్ల రహదారి నిర్మాణం

### మూసీ రివర్‌ఫ్రంట్‌కు రూ.1,108 కోట్ల నిధులు

- ఓంకారేశ్వర ఆలయానికి కొత్త రూపు.. భారీ ప్రణాళిక
- మూసీ అభివృద్ధిలో మంచిరేవులకు ప్రత్యేక ప్రాధాన్యం
- రూ.1,108 కోట్ల పనులకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ 03
- ఆలయ సముదాయం.. రహదారి.. మంచిరేవులకు భారీ ప్రాజెక్టులు



# రెండు డీఏలు మంజూరు 02

# సామాన్యులకు ఆర్బీఐ షాక్..

## రెపో రేటు 5.5 శాతానికి పెంపు

- రుణగ్రహీతలకు ఆర్బీఐ షాక్.. ఈఎంఐలు పెరిగే ఛాన్స్
- వడ్డీ రేట్లు పెంచిన ఆర్బీఐ.. లోన్లపై ప్రభావం
- రెపో రేటు పెంపుతో బ్యాంకులపై ప్రభావం
- రుణాలపై వడ్డీ భారం.. ఆర్బీఐ కీలక నిర్ణయం 07
- ఎఫ్‌డీ డిపాజిటర్లకు స్వల్ప ఊరట
- రెపో రేటు పెంపుతో రుణగ్రహీతల్లో ఆందోళన




# భట్టిపై హరీశ్ రావు విమర్శలు

## తగుదునమ్మా అంటూ వచ్చి తప్పించుకుంటూరా?

రూ.5,420 కోట్ల భారంపై బీఆర్ఎస్ పోరాట హెచ్చరిక

'ప్రజా పాలన అంటే ఇదేనా?'.. భట్టిని ప్రశ్నించిన హరీశ్

- విద్యుత్ ఉత్పత్తి తగ్గడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్
- సింగరేణి విద్యుత్‌పై కాంగ్రెస్‌ను టార్గెట్ చేసిన హరీశ్
- రూ.5,420 కోట్ల భారంపై బీఆర్ఎస్ పోరాట హెచ్చరిక
- విద్యుత్ కోతలపై భట్టి, హరీశ్ మధ్య మాటల యుద్ధం 02
- 'ప్రజా పాలన అంటే ఇదేనా?'.. భట్టిని ప్రశ్నించిన హరీశ్
- కరెంట్ సమస్యలపై కాంగ్రెస్‌కు హరీశ్ రావు సవాల్



# రెండు డీఏలు మంజూరు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** దసరా పండుగ వేళ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త అందించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలు (కరువు భత్యం) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో రెండు డీఏలు చెల్లించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ డీఏల పెంపుతో రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా సుమారు రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని ప్రభుత్వం అంచనా వేసింది.

**డీఏ బకాయిలు ఇలా..**

జనవరి 2024 నుంచి డీఏను 37.31 శాతానికి పెంచింది. అలాగే 2015 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 81.72 శాతానికి, 2020 పే స్కేల్ ఉద్యోగులకు 40.04 శాతానికి, 2016 పే స్కేల్ ఉద్యోగులకు 53 శాతానికి, 2006 పే స్కేల్ ఉద్యోగులకు 246 శాతానికి పెంచింది. యూజీసీ, ఏఐసీటీఈ పరిధిలోని ఉద్యోగులకు కూడా డీఏ పెంపు వర్తించనుంది. పెంచిన డీఏను అక్టోబర్ నెల జీతంతో కలిపి చెల్లించనున్నారు. నవంబర్ 1న ఉద్యోగుల ఖాతాల్లో పెంచిన డీఏ జమ కానుంది. డీఏ బకాయిలను ప్రభుత్వం 33 వాయిదాల్లో చెల్లించనుంది. జూలై 2024 డీఏ బకాయిలను 27 వాయిదాల్లో చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. డీఏ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.



# సుప్రీంకోర్టుకు వైసీపీ.. కౌంటర్‌గా ప్రభుత్వం కేవియట్

**ఆంధ్రప్రదేశ్ :**రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాజకీయం, న్యాయపోరాటం మరింత వేడెక్కింది. రాష్ట్రంలో 'సర్' ప్రక్రియ ఇంకా పూర్తి కాకుండానే స్థానిక ఎన్నికలకు సిద్ధవుతున్నారని ఆరోపిస్తూ వైసీపీ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వెలువడే అవకాశం ఉన్నందున, ఈ వ్యవహారంపై అత్యవసరంగా విచారణ చేపట్టాలని, సర్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ తరఫు న్యాయవాది సుప్రీంకోర్టును కోరారు. దీంతో ప్రభుత్వం కూడా వేగంగా స్పందించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ వైసీపీ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై తమ వాదనలు కూడా విన్న తర్వాతే ఎలాంటి ఆదేశాలైనా ఇవ్వాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో 'కేవియట్' పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఈ కేసులో తమ అభిప్రాయం చెప్పకుండా ఎలాంటి ఏకపక్ష ఉత్తర్వులు వెలువడకుండా ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది.

**ఏపీ లోకల్ బాడీ ఎన్నికలపై..**

ఇంతకుముందు ఏపీ లోకల్ బాడీ ఎన్నికలపై హైకోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించడంతో పాటు, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన రెండు జీవోలను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని స్పష్టం చేసిన హైకోర్టు, వైసీపీ వేసిన పలు పిటిషన్లను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ వైసీపీ సుప్రీంకోర్టు మెట్లు ఎక్కడంతో ఇప్పుడు సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ చేయం

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఎల్‌నినో వల్ల దేశంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని.. విద్యుత్‌కి సంబంధించి రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా 19,892 మెగావాట్ల డిమాండ్ ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కర్ణాటక పెద్ద రాష్ట్రం, వాళ్ళ డిమాండ్ 20 వేల మెగావాట్లు.. కానీ మన రాష్ట్రంలో విద్యుత్ పీక్‌కి డిమాండ్ పెరిగిందన్నారు. అయినా.. ఎలాంటి ఇబ్బంది కట్స్ లేకుండా సరఫరా చేస్తున్నామన్నారు. విద్యుత్తు వినియోగంపై తాజాగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఇబ్బందుల్లో కూడా జాగ్రత్తగా విద్యుత్ అందిస్తున్న సిబ్బందిని అభినందించాల్సింది పోయి.. కొందరు నాయకులు తప్పుడు మాటలు చెప్పి తప్పుడు తోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. అందుకే ప్రజలకు వాస్తవాలు చెప్పాలని నిర్ణయం తీసుకున్నామని, ఈ ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్‌ను నమ్మే పార్టీ అన్నారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా.. పదేళ్లు మంత్రిగా చేసిన మీరు రాష్ట్రానికి నష్టం చేకూరేలా మాట్లాడుతున్నారన్నారు. ఇది రాష్ట్రానికి మంచిది కాదు.. మీకు మీరే ప్రైవేటేజేషన్ చేస్తున్నారని చెప్పడం సరికాదు. రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారంటూ మాజీ మంత్రి హరీష్‌రావుపై విరుచుకుపడ్డారు. యాదాద్రి పవర్ ప్లాంట్ గురించి ఏదో మాట్లాడారు. యాదాద్రి పవర్ ప్లాంట్ డీపీఆర్ ఉందా..? కనీసం కోల్ లింకేజ్ ప్లాన్ చేశారా? అని ప్రశ్నించారు. నది లేకుండా.. హైడల్ పవర్ కడితే ఎలా ఉంటుందో.. కోల్ లేకుండా థర్మల్ పవర్ పెడితే అంతే అన్నారు. కోల్ లేకుండా యాదాద్రి థర్మల్ పవర్ ఎలా కట్టారని ప్రశ్నించారు. స్టార్టింగ్ నుంచి కోల్ లేకుండా యాదాద్రి పవర్ ప్రాజెక్టు కట్టి.. రాష్ట్రం మీద భారం వేశారన్నారు.కోల్ అలాట్ మెంట్ చేయించలేక పోయింది మీరు. 7 శాతమే ఇస్తాం అని ఒప్పందం చేసింది మీరే అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గత ప్రభుత్వాన్ని విమర్శించారు.. జెన్ కో నే పూర్తిగా సప్లై చేస్తుంది అని మరో ఒప్పందం అంటూ కాగితాల మీద అబద్ధాలు రాసింది గత ప్రభుత్వమని ఆరోపించారు. "సింగరేణిలో లేకుంటే.. కేంద్రం కోల్ బ్లాక్స్ నుంచి తెద్దాం అని ప్రయత్నం అయినా చేశారా? సింగరేణికి ఆదేశాలు అయినా ఇచ్చారా? కోల్ బ్లాక్‌లోకి ఆక్షన్ లేకుండా ఆపేసింది మీరు. ఉన్న కోల్ బ్లాక్స్‌లో14 మూత పడ్డాయి. యాక్షన్‌లోకి వెళ్తే కొన్ని బ్లాకులు అయినా వచ్చేవి. మీరు అసలు ఆ ప్రయత్నం కూడా చేయలేదు. సింగరేణి కోల్ తగ్గింది అంటున్నారు. 2025 లో 62.07 మెట్రిక్ టన్నులు అమ్మింది సింగరేణి. 14 బ్లాకులు క్లోజ్ అయినా.. 62 మెట్రిక్ టన్నులు తీశాం అంటే తక్కువా ..? ఎక్కువా..? విశాఖ పట్నం, కృష్ణపట్నం నుంచి కోల్ ఇవ్వండి అని 2016లో రైల్వేకి లేఖ రాశారు. ఇదైనా చేశారా అంటే అదీ లేదు. మీరు మొదలు పెట్టారు కానీ ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నం చేశారా..? 50 శాతం ఇప్పుడు కోల్ వాడతాం అని.. మిగిలినది ఇంపోర్ట్ చేసుకుంటాం అని చెప్పారు. తర్వాత 100 శాతం సింగరేణి నుంచి తీసుకు వచ్చే ప్లాన్ చేస్తుంది అని కోర్టులో కేసు వేశారు. దాన్ని మీరు హ్యాండిల్ చేశారా? మేం అధికారంలోకి వచ్చాక పబ్లిక్ హియరింగ్ పెట్టాం. 2017 వరకే ప్లాంట్ ఇస్తాం అన్నారు. 2023 వచ్చినా ప్రాజెక్టు పూర్తి కాలేదు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు క్లియర్ చేయించి ప్లాంట్ పూర్తి చేశాం. కిందా మీద పడి కోల్ సప్లై చేస్తున్నాం. 2025లో 2 యూనిట్‌లు, 2026లో రెండు యూనిట్లు మొదలు పెట్టాం. చేసే తప్పులు చేసి.. తగుదునమ్మా అని మాట్లాడుతున్నారు." అని విమర్శించారు."హరీష్ మాటలు చూస్తుంటే నవ్వాలా..? ఏడవాలో అర్థం కావడం లేదు. వారానికి ఒకటి మీ తప్పులు ఆధారాలతో సహా బయట పెడతా. యాదాద్రి పవర్ ప్లాంట్‌కి వేరే వాళ్ళకు ఇచ్చిన బొగ్గు వాడుకుంటున్నాం. నైనీ బ్లాక్ కనీసం పట్టించుకోలేదు మీరు. నేను వెళ్ళి ఒప్పించి.. మైనింగ్ మొదలు పెట్టాం. అక్కడి నుంచి యాదాద్రికి కోల్ ఇస్తున్నాం. జయపూర్ ప్లాంట్‌కి.. అలాట్ చేసిన వాళ్ళకు మాత్రమే నైని నుంచి ఇవ్వగలం. కేంద్రానికి లేఖలు రాసి కోల్ అలాట్ చేసుకుంటున్నాం. మీరు చేసిన తప్పులు సరిదిద్దుతూ పవర్ ప్లాంట్ నడిపిస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ నుంచి తక్కువ ధరకు విద్యుత్ వస్తుందా అంటే అది కూడా లేదు. యూనిట్‌కి రూ.6.60 పైసలు పడుతుంది. కాకతీయ నుంచి రూ.4.97 పడుతుంది. కొత్తగూడ నుంచి రూ.4.62 కి పడుతుంది. ఎవరి మీద పడుతుంది ఈ భారం. మీరు ఏ రకంగా మేలు చేసినట్టు..? యాదాద్రి ప్లాంట్ లైఫ్ టైమ్ 25 ఏళ్లు. రూ. 40 వేల కోట్లు రాష్ట్రం మీద భారం వేశారు మీరు. గ్రిడ్ వచ్చాక.. పవర్ ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా పవర్ సప్లై చేయొచ్చు. అది వదిలేసి.. ఇలాంటి ప్లాంట్స్ పెట్టి నష్టం చేసింది మీరు. బ్లాకులో ఏం బొగ్గు దొరికితే అది ఇస్తారు. కానీ జీ9 నుంచి తేవాలి అంటున్నారు. బొగ్గు అందుబాటులో తెచ్చుకోవాల్సిన బాధ్యత అప్పుడు ఎందుకు మర్చిపోయారు. అది దొరక పోతే.. ఇంకో బ్లాక్ నుంచి తెస్తున్నాం. మాకు ప్లానింగ్ ఉంది కాబట్టే సింగరేణిలో ప్లాంట్ పెట్టాం. మేం పెట్టే యూనిట్.. మీరు పెట్టిన యాదాద్రి కంటే తక్కువ ధరకు విద్యుత్ వస్తుంది. అది మా ప్లాన్. థర్మల్ పవర్ ప్రొడక్షన్ తగ్గిస్తున్నారు అంటున్నారు. 89.6 మిలియన్ యూనిట్లు ప్రొడక్షన్ చేశాం." అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు.

# పత్తి కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి...



**నల్లగొండ ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :**

ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026-27 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేసేందుకు సంసిద్ధంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మార్కెటింగ్, వ్యవసాయ, అనుబంధ నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఘనంగా రక్తదాన శిబిరంశాఖల అధికారులను ఆదేశించారు. 2026-27 పత్తి మద్దతు ధర సేకరణపై బుధవారం జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ లో జిల్లాలో సుమారు 5 లక్షల 93,795 ఎకరాలలో పత్తి సాగు అవ్వగా, 3 లక్షల 56 వేల 257 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కి వచ్చే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ అధికారులు సమర్పించడం జరిగిందని, అందుకు తగ్గట్టుగా పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి కొనుగోలుకు జిల్లాలో 26 జిన్నింగ్ మిల్లులు ఉండగా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 10 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి సిసిఐ ద్వారా క్వింటాలుకు 8667 /- రూపాయల మద్దతు ధరను ప్రకటించింది. తేమశాతం 8 వరకు ఉంటే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఘనంగా రక్తదాన శిబిరం







**నల్లగొండ, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి అన్నారు. నల్గొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) సెమినార్ హాల్‌లో యన్ యస్ యస్ యూనిట్స్ ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం కేవలం దానం కాదని.. ఒక ప్రాణానికి మరో ప్రాణం అండగా నిలిచే మహోన్నత సేవ అని అన్నారు. ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన యువత రక్తదానంపై ఉన్న అపోహలను వీడి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేయడంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ఎంతో కీలకమని ఆయన అన్నారు. ఒక్క యూనిట్ రక్తం ఒకరి జీవితాన్ని నిలబెట్టే అమూల్యమైన సహాయంగా మారుతుందని, అందువల్ల ప్రతి ఆరోగ్యవంతుడూ రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రాణం అంతా రక్తం లోనే ఉంది. రక్త దానం చేసి ప్రాణ దాతలుకండి అని అన్నారు. యువతలో రక్తదానంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, రక్తదాతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన దాతలను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాసులు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మునిస్వామి, కో-ఆర్డినేటర్ డా. బత్తిని నాగరాజ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ నర్సింగ్ కోటయ్య, డాక్టర్ అదే మల్లేశం, మంద సావిత్రి, యం వెంకట్ రెడ్డి. డాక్టర్ చైతన్య ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్,డా. ప్రీతి ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్, టెక్నీషియన్స్ జి నరేష్ రెడ్డి, జి. అనిత, జి శైలేష్, ఎండి సోహాల్,పి హర్షిత్, కె సుశీల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేస్తాం



**మంచిర్యాల,ఫ్లాష్ ఇండియా :** ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నాయకులు, ఆర్టీసీ కార్మికులు మంత్రి వివేక్‌ను ఆయన నివాసంలో కలిసి పలు సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో నెలకొన్న పరిస్థితులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి కార్మికులతో చర్చించారు. కార్మికులతో మాట్లాడిన మంత్రి వివేక్ రాబోయే ఆర్టీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బాణం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు.ఐఎన్‌టీయూసీ విజయం సాధిస్తే కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఐఎన్‌టీయూసీ అధికారంలోకి వస్తే కార్మికులకు రావాల్సిన వేతన సవరణతో పాటు ఇతర ప్రయోజనాలు కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సేవలను ఆర్టీసీ కార్మికులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు కూడా హైదరాబాద్‌లోని తార్నాక ఆర్టీసీ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్యసేవలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను కూడా త్వరితగతిన ప్రారంభించేందుకు కృషి చేస్తామని మంత్రి వివేక్ కార్మికులకు హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం, మెరుగైన పని పరిస్థితులు, వైద్య సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, కరీంనగర్ జోనల్ ఆర్టీసీ ఎన్నికల ఐఎన్‌టీయూసీ ఇన్‌చార్జి డాక్టర్ వేణుగోపాలాచారి, ఐఎన్‌టీయూసీ రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల మల్లేశ్, కార్యదర్శి భూమేశ్వర్ రావు, డిపో సెక్రటరీ సుదర్శన్, బుర్ర సత్యం, డిపో వైస్ ప్రెసిడెంట్ గోగర్ల రమేశ్, అనుషా, చంద్రకళ, కోట శ్రీనివాస్, మంగా తదితరులు పాల్గొన్నారు.

# భట్టిపై హరీశ రావు విమర్శలు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** కుంటి సాకులు చెప్పి సంబంధం లేని కాగితాలు చూపి ప్రతిపక్షం అడుగుతున్న ప్రశ్నలకు జవాబు చెప్పకుండా "తగుదునమ్మా" అంటూ వచ్చి తప్పించుకున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీరు ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. విద్యుత్ వినియోగదారులపై ట్రూప్ అప్ చార్జీల పేరిట రూ.5,420 కోట్ల భారం మోపడం గురించి బీఆర్ఎస్ ప్రశ్నిస్తే ఒక్క మాట కూడా మాట్లాడకుండా వెళ్లిపోవడం ప్రజా పాలన అంటారా? అని నిలదీశారు. ఇవాళ మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలకు హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

**శుభవార్త అనుకుంటే ఉసూరుమనిపించారు:**

ప్రజలపై మోపిన భారాన్ని ఉపసంహరించుకొని పండుగ పూట శుభవార్త చెబుతారనుకుంటే భట్టి ఉసూరుమనిపించారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రూ.5,420 కోట్ల భారం ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తామని భట్టి విక్రమార్క పక్కనే కూర్చొని అధికారులతో చెప్పించడం కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనం అన్నారు. రైతులు రోడ్ల మీదకు వచ్చి కరెంట్ కోసం ధర్నాలు చేస్తుంటే, కోతలే లేవు అని చెప్పడం మీకే చెల్లిందని మీరు సక్రమంగా కరెంట్ సరఫరా చేస్తే రైతులు ఎందుకు సబ్ స్టేషన్ల ముందు వస్తారు? ఎందుకు రోడ్లపై ధర్నాలు చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడైనా ఇలా రైతులు రోడ్లెక్కారా? మీరు తెస్తానన్న అనాటి రోజుకు ఇవేనా? అని నిదీశారు. ప్రజల సమస్యల గురించి మాట్లాడుతుంటే సవాళ్లు విసిరన భట్టి గారూ..మేము అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ఎందుకు సమాధానం చెప్పలేదన్నారు.

**డిప్యూటీ సీఎం స్థాయిలో అబద్ధాలు:**

భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ 15 ఫిబ్రవరి నాటి F. No. 23014/1/2018-CLD ప్రకారం ఎస్సీసీఎల్ గనుల నుండి 14 MTPA G-9 గ్రేడ్ బొగ్గును యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు కేటాయించిందని అలాంటప్పుడు కేటాయింపు లేదు అని ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎందుకు సత్య దూరపు మాటలు మాట్లాడారు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ఎల్ నినో సాకు చెబుతూ యాదాద్రిలో 3000 మెగావాట్లు, భద్రాద్రిలో 540 మెగావాట్లు, కేటీపీఎస్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అగిన మాట నిజం కాదా? ఇది మీ పరిపాలన వైఫల్యం కాకుంటే మరేమిటన్నారు.రాష్ట్రంలో మొత్తంగా 140 మిలియన్ యూనిట్ల కెపాసిటీ ఉంటే 89 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నట్లు మీరే చెప్పారు కదా. ఇది మీ వైల్యం కాదా? అని మండిపడ్డారు. బొగ్గు ఉన్న దగ్గరే విద్యుత్ ప్లాంట్ ఉండాలె అని చెబుతున్న మీరు, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాయలసీవలో నీళ్ళు, బొగ్గు లేని చోట థర్మల్ ప్లాంట్ పెట్టింది నిజం కాదా? ఆనాడు ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు.సింగరేణిలో సైట్ విజిట్ సర్టిఫెట్ అనే నిబంధన పెట్టి అధిక ధరలకు టెండర్లు కట్టబెట్టి, అనుయాయులు లబ్ధి చేకూర్చింది మీ ప్రభుత్వం కాదా? ఇప్పటికీ ఆ టెండర్లు రద్దు చేయనిది, విచారణ జరపనిది నిజం కాదా అన్నారు.

**సింగరేణి విద్యుత్‌ను రాజస్థాన్‌కు కట్టబెడతారా?**

మన రాష్ట్ర విద్యుత్ అవసరాలను పక్కన పెట్టి సింగరేణి నిర్మిస్తున్న 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్‌ను రాజస్థాన్ రాష్ట్రానికి ఇవ్వడానికి ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడమేనని హరీశ్ రావు మండిపడ్డారు. రూపాయి పెట్టుబడి లేకుండా తక్కువ ధరకు 1600 మెగావాట్ల విద్యుత్‌ను ఎన్‌టీపీసీ ఇస్తానన్నా తిరస్కరించి, ఈరోజు రాష్ట్రంలో కరెంట్ కోతలకు కారణమైంది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించేందుకు 'ఎనర్జీ రిఫార్మ్స్ కమిటీ' పేరిట ప్రొఫెసర్ అరవింద్ సుబ్రమణ్యంను నియమించే ప్రతిపాదనలు నిజమో కాదో ప్రభుత్వం స్పష్టం చేయాలని, ఆ నోట్ ఫైల్‌ను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కరెంట్ కోతలు లేకుండా చూసి, ప్రజలపై వేసిన రూ.5,420 కోట్ల విద్యుత్ భారాన్ని వెనక్కి తీసుకోకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ప్రజా పోరాటం చేపడతామని హెచ్చరించారు.

# వీవోఏపై దాడి.. నిందితుడిపై అట్రాసిటీ కేసు నమోదు




**నల్లగొండ జిల్లా చింతపల్లి, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పీకే మల్లేపల్లికి చెందిన దళిత మహిళ, వీవోఏ మాధవిపై దాడి చేసిన అమర్నాథ్ గౌడ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.పొదుపు సంఘంలో తలెత్తిన వాగ్వాదంలో కులం పేరుతో దూషించి, భౌతిక దాడులకు పాల్పడ్డారని బాధితురాలి ఫిర్యాదు మేరకు అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో సీఐ రాజు, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పాల్గొన్నారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా
మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి
7730032999
flashindiadaily@gmail.com

# ఓటు బచావో - దేశ్ బచావో!

**హుస్నాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఈరోజు మహాత్మా గాంధీజీ సాక్షిగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని సంకల్పంతో ఇక్కడ నిరసన తెలుపుతున్నాం ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. అదే విధంగా ఈరోజు మరోసారి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న పరిస్థితుల్లో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉంది. కానీ ఎన్నికల ప్రక్రియలో ఓట్ల తొలగింపు, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి.కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరింది. అయినప్పటికీ దేశవ్యాప్తంగా ఓట్ల తొలగింపు జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.అందుకే కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు "ఓటు బచావో - దేశ్ బచావో" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గారు, ప్రియాంకా గాంధీ గారు, మల్లికార్జున ఖర్గే గారు, కేసీ వేణుగోపాల్ గారు తదితర నాయకులను అరెస్ట్ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ప్రజల గొంతుకను అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచలేరు.ఈ అరెస్టులకు నిరసనగా దేశ రాజధాని ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. తెలంగాణ ముఖ్యమంత్రి గారు కూడా ఢిల్లీలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని అరెస్టులను ఖండించారు.మనమందరం కూడా ఈరోజు ఇక్కడ గాంధీజీ సాక్షిగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరసన వ్యక్తం చేస్తున్నాం.రాజీవ్ గాంధీ గారి హయాంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించబడింది. ఆ ఓటు హక్కు ప్రతి భారతీయుడి ప్రజాస్వామ్య గుర్తింపు. అలాంటి ఓటును ఎవరైనా అక్రమంగా తొలగిస్తే ప్రజాస్వామ్యానికి తీవ్ర నష్టం జరుగుతుంది.అందుకే ఈ ఉద్యమం కేవలం ఒక రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు. ఇది ప్రతి ఓటరు హక్కుకు సంబంధించిన ఉద్యమం. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి ఈ విషయం తెలియాలి.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలి. ఎన్నికల సంఘం బాధ్యత ఓట్లను తొలగించడం కాదు; అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేసి, ఓటర్ల జాబితాను పారదర్శకంగా నిర్వహించడం.గతంలో కూడా ఓటర్ల జాబితాల సవరణలు జరిగాయి. కానీ ఇప్పుడు లక్షలాది ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తమ ఓటు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలి.ఈరోజు మనతో కలిసి నర్సారెడ్డి గారు, స్థానిక నాయకులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. పట్టణ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ సందేశాన్ని గ్రామగ్రామాన, ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు సంఘటితంగా పోరాడాలి.మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు మనకు ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని అందించారు. వారి విగ్రహాలకు నివాళులర్పిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన పోరాటాన్ని మరింత బలోపేతం చేద్దాం.మన హక్కులను కాపాడుకుందాం.మన ప్రజల హక్కులను కాపాడుకుందాం.మన ఓటు హక్కును కాపాడుకుందాం.రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలి. ఎంపీలను, ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేసి వారి గొంతును అణచివేయడం నియంతృత్వ వైఖరికి నిదర్శనం.అలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.

# మూసీ రివర్‌ఫ్రంట్ కు భారీ నిధులు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** మూసీ రివర్‌ఫ్రంట్‌లో భారీ అభివృద్ధి పనులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధితో పాటు ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి కలిపి రూ.1,108.27 కోట్లకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ మేరకు G.O.Rt.No.928 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మంచిరేవులలో ఓంకారేశ్వర స్వామి ఆలయ సముదాయ అభివృద్ధి పనులకు రూ.948.65 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఆలయ సముదాయంలో రాజగోపురాలు, యాగశాల, పుష్కరిణి తదితర నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే ఆరు లేన్ల రహదారి నిర్మాణానికి మరో రూ.159.62 కోట్లు కేటాయించింది. 30 మీటర్లు.. 100 అడుగుల వెడల్పుతో ఆరు లేన్ల రోడ్డును నిర్మించనున్నారు. ఇస్తానా విల్లాస్ నుంచి కీర్తి వెస్ట్‌విండ్ విల్లాస్ వరకు సుమారు 2.50 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఈ ఆరు లేన్ల రహదారి గ్రేహౌండ్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రాంతాలకు అనుసంధానం కానుంది. అలాగే మూసీ రివర్‌ఫ్రంట్ రోడ్ నెట్‌వర్క్‌తో ఓంకారేశ్వర ఆలయ సముదాయానికి మెరుగైన కనెక్టివిటీ కల్పించనున్నారు.

**మరో కీలక నిర్ణయం**

మూసీ ప్రాజెక్ట్‌లో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయ అభివృద్ధికి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేసింది. రూ.700 కోట్ల ఆలయ ప్రాజెక్ట్‌కు టెక్నికల్ కమిటీ సాంకేతిక మార్గదర్శకత్వం అందించనుంది. డిజైన్లు, డీపీఆర్‌లు, రేట్లు, టెండర్లపై కమిటీకి కీలక బాధ్యతలు అప్పగించారు. దీనికి సంబంధించి సర్కార్ G.O.Rt.No.929ను జారీ చేసింది.

# పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాను

**కరీంనగర్,ఫ్లాష్ ఇండియా :** కేసీఆర్ భూ వివాదాలపై చర్యలు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే సోయి, దమ్ము కాంగ్రెస్ లేదని, కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై పోరాడే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలున్నాయని ఆరోపించారు. నాకు బీజేపీ ఎన్నో పదవులు, అవకాశాలిచ్చిందని పదవుల కోసం పాకులాడే వ్యక్తి నేను కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శిరసావహిస్తానని కార్యకర్తగా పార్టీ కోసం పని చేస్తానన్నారు. మోడీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో గీతాభవన్ చౌరస్తా నుండి హౌజింగ్ బోర్డు కాలనీ పడవ చౌరస్తా వరకు 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. ఈసీపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై మండిపడ్డారు.

**ఓట్ చోరీ, సీట్ చోరీ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ కే:**

ఓట్ చోరీ, సీట్ చోరీ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ పార్టీకే ఉన్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. దేశంలో మొట్టమొదటి ఓట్, సీట్ చోరీకి పాల్పడిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని ఆరోపించారు. 1946లో పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదిస్తే కాంగ్రెస్ మాత్రం నెహ్రూను ప్రధాని చేసి ఓటు, సీటు చోరీకి పాల్పడిందని దుయ్యబట్టారు. దేశంలో పెద్ద ఎత్తున భోగస్ ఓట్లున్నాయని కాంగ్రెస్ చెప్పింది కదా ఆ ఓట్లన్నీ తొలగిస్తుంటే అభ్యంతరం ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రధాని మోడీకి ఓట్, సీట్ చోరీకి పాల్పడాల్సిన కర్మ లేనేలేదని.. ఆయనకు కుటుంబమే లేదని, బ్యాంకు బ్యాలెన్స్, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు అవసరమే లేదన్నారు. ప్రధాని పదవి నుండి దిగిపోయిన వెంటనే జబ్బకు సంచి తగిలించుకుని సామాన్యుడిలా ప్రజా సేవలో తరించే మహనీయుడు మోడీ అని అభివర్ణించారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ నిర్విరామంగా పనిచేస్తున్నారన్నారు.

**జెన్ జీలారా.... వారి మాటలు నమ్మి మోసపోకండి:**

కాంగ్రెస్ సహా కొన్ని రాజకీయ పార్టీలు చెబుతున్న మాటలు విని జెన్ జీలు మోసపోవద్దన్నారు. మోడీ రాజకీయ నేపథ్యం, చరిత్ర, ఆయన చేసిన సేవలను యువత గుర్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మోడీ లేని భారత్‌ను ఊహించలేమని. స్వార్థం వీడి దేశం కోసం ఆలోచించండి. 2014కు ముందు... నేడు భారత్ ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన సంస్థ అని ఇదేమి బీజేపీ జేబు సంస్థ కాదన్నారు. ప్రజలంతా విచక్షణతో ఓట్లు వేస్తున్నారు కాబట్టే ప్రజాస్వామ్యం ఫరిఢవిల్లుతోందన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకే పెను ప్రమాదం అని జ్ఞానేశ్ కుమార్ అంశం కోర్టులో తేల్చుకోవాలని విపక్షాలపై మండిపడ్డారు. రాజ్యాంగ సంస్థపై దాడి దుర్మార్గం అని అపాయింట్ మెంట్ తీసుకుని రాహుల్ గాంధీ ఈసీని ఎప్పుడైనా కలువొచ్చన్నారు. నిన్న ఈసీ అపాయిట్ మెంట్ ఎందుకు తీసుకోలేదు? వందల మందితో దాడికి వెళితే అడ్డుకోక ఏం చేస్తారు? అని ప్రశ్నించారు. అర్హుడైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాదు, అనర్హులను ఓట్ల జాబితా నుండి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యం అన్నారు. చనిపోయిన పీవీ నర్సింహారావు పేరు మొన్నటిదాకా ఓటర్ల జాబితాలో ఉందని 'సర్'తో ఆ ఓటును తొలగించారు అది కూడా తప్పేనా? అన్నారు. తెలంగాణలో 2014కు ముందు లక్షలాది మంది రోహింగ్యాలు, పాకిస్తాన్, బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులున్నారని ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకుపైగా రోహింగ్యాల ఓట్లున్నాయన్నారు.

# 2047 నాటికి వికసిత భారతే లక్ష్యం..

**ఢిల్లీ :** ప్రభుత్వ అధినేతగా పాతికేళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న వేళ ప్రధాని మోడీ దేశప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఓ కొత్త నినాదాన్ని ప్రజల ముందుకు తెచ్చారు. 2047 నాటికి భారత్‌ను సంపూర్ణంగా 'వికసిత భారత్'గా, ఆత్మనిర్భర భారత్‌గా మార్చడమే మన ప్రధాన లక్ష్యమని, దీనిని మనం సాధించి తీరుతామని ప్రధాని మోడీ ఎంతో నమ్మకంతో పునరుద్ఘాటించారు. "మనం చేసి తీరుతాం... We Will Do It" అని ఆయన పిలుపునివ్వగా, సభలో పాల్గొన్న ప్రజలంతా అంతే ఉత్సాహంతో ఆ నినాదాన్ని అందుకున్నారు. 'వికసిత భారత్ సంకల్ప సభ'లో మాట్లాడిన ప్రధాని మోడీ, తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. 2001 అక్టోబర్ 7న తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఒక ప్రభుత్వ అధినేతగా వరుసగా 25 ఏళ్లు సేవ చేసే అవకాశం వస్తుందని తాను ఏనాడూ ఊహించలేదని అన్నారు. ఈ మైలురాయిని చేరుకోవడానికి ప్రజల నిరంతర ఆశీస్సులే కారణమని, ఆ క్రెడిట్ అంతా ప్రజలకే దక్కుతుందని వినమ్రంగా చెప్పారు.తన ఈ పాతికేళ్ల ప్రయాణంలో ఎదురైన ప్రతీ అనుభవం నుంచి ఎంతో నేర్చుకున్నానని మోడీ తెలిపారు. జీవితంలో జరిగిన ఏ సంఘటనా వృథా పోలేదని, విజయం వచ్చినప్పుడు అది తనను వినమ్రంగా ఉండటం నేర్పితే, వైఫల్యాలు లేదా పతనాలు మళ్లీ ఎలా గెలిచి నిలబడాలో నేర్పాయని పేర్కొన్నారు. అలాగే శుభాకాంక్షలు తెలిపిన శ్రేయోభిలాషులు తనలో ఉత్సాహాన్ని నింపితే, విమర్శకులు తనను తాను సమీక్షించుకునేలా చేశారన్నారు. ప్రతీ సంక్షోభం తన ఓర్పుకు పరీక్షగా నిలిచిందని, లభించిన ప్రతీ విజయం బాధ్యతను పెంచుతూ, అంతకంటే పెద్ద లక్ష్యాల వైపు అడుగులు వేసే ధైర్యాన్ని ఇచ్చిందని వెల్లడించారు. గడిచిన 25 ఏళ్లలో ఎన్నో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు వచ్చాయని, అన్నింట్లోనూ ప్రజలు తనపై నమ్మకంతో నిరంతరం సేవ చేసే అవకాశాన్ని ఇచ్చారని ప్రధాని మోడీ గుర్తుచేసుకున్నారు. బీజేపీ, ఎన్డీయే కూటమి నాయకులకు, సహచర మంత్రులకు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే రాజకీయ భాగస్వాములందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యానికి, దేశ రాజ్యాంగానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా 'సేవా జ్యోతి యాత్ర'లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, ప్రజల అపారమైన నమ్మకం వల్లే ఈ సుదీర్ఘ ప్రయాణం సాధ్యమైందని చెప్పారు.అంతకుముందు రోజు ఉదయమే తాను ఢిల్లీలోని శ్రీ వినాయక ఆలయానికి వెళ్లినట్లు ప్రధాని తెలిపారు. అక్కడ 140 కోట్లకు పైగా ఉన్న భారతీయ ప్రజలందరి సంక్షేమం కోసం ప్రార్థించానని, దేవుడిని ఒక్కటే కోరుకున్నానని చెప్పారు. మరింత శక్తితో, రెట్టింపు ఉత్సాహంతో దేశం కోసం పనిచేసే సామర్థ్యాన్ని, రేయింబవళ్లు ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ప్రసాదించమని వేడుకున్నట్లు తెలిపారు. ఈ 25 ఏళ్ల ప్రయాణం తనకు ఎంతో సంతృప్తిని, కృతజ్ఞతా భావాన్ని ఇచ్చిందని, అయితే తన దృష్టి ఎప్పుడూ భవిష్యత్తుపైనే ఉందని స్పష్టం చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా, స్వయం సమృద్ధి కలిగిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఆ లక్ష్య సాధన కోసం "We Will Do It" అనే దృఢ సంకల్పంతో ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు.

**'పాలసీ పారాలసిస్' నుంచి 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వరకు.. దేశాభివృద్ధిపై మోడీ కీలక వ్యాఖ్యలు..**

తాను అధికార బాధ్యతలు చేపట్టేటప్పుడు 'ఏది ఏమైనా సాధించి తీరాలి' అనే దృఢ సంకల్పం తీసుకున్నానని, ఈరోజు దేశ ముఖచిత్రమే మారిపోయిందని ప్రధాని మోడీ సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఏదైనా చిన్న సంక్షోభం వస్తేనే భారత ఆర్థిక వ్యవస్థ కుదేలైపోయేదని, కానీ ఈ రోజు ఏ సంక్షోభం వచ్చినా భారత్ చూపిస్తున్న సామర్థ్యం గురించి ప్రపంచమంతా చర్చించుకుంటోందని గుర్తుచేశారు. ఒకప్పుడు దేశంలో నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితిని 'పాలసీ పారాలిసిస్' అని విమర్శించేవారని, కానీ నేడు దేశంలో 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' పరిగెడుతోందని తెలిపారు. పూర్వపు రోజుల్లో విదేశాల నుంచి దిగుమతులు (ఇంపోర్ట్) పెంచుకోవడానికి మార్గాలు వెతికేవారని, కానీ ఈ రోజు భారత్ స్వయంగా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి (ఎక్స్‌పోర్ట్) చేస్తోందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజా సేవలో విజయవంతంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన 'వికసిత్ భారత్ సంకల్ప్ సభ'లో మాట్లాడారు. ఈ సందర్భంగా 2014 కంటే ముందు దేశం ఉన్న పరిస్థితిని గుర్తుచేస్తూ.. ఆ రోజుల్లో ద్రవ్యోల్బణాన్ని (ద్రవ్యోల్బణం పెరిగిపోవడాన్ని) అందరూ 'చేతులెత్తేసిన వ్యవహారం' (గాన్ కేస్) అని అనుకునేవారని అన్నారు. అప్పట్లో దేశానికి ఒక కొత్త ఉత్సాహం, కొత్త శక్తి అత్యవసరంగా కావాల్సి వచ్చిందని చెప్పారు.వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పుల గురించి కూడా ప్రధాని మోడీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చూసుకుంటే.. 2015 నుంచి 2025 మధ్య ఉన్న ఈ దశాబ్ద కాలం వ్యవసాయ రంగంలో పాత రికార్డులన్నింటినీ తిరగరాసి సరికొత్త రికార్డులను సృష్టించిందని అన్నారు. మన ఆలోచన, ఉద్దేశం స్పష్టంగా ఉండి (నియ్యత్ సాఫ్), విధానాలు నిఖార్సుగా ఉన్నప్పుడే (నీతి స్పష్ట్) ఇది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' అనేది మంచి పాలనకు మూలస్తంభమని, అయితే దేశాన్ని చాలా కాలం పాటు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే విడదీస్తూ వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక భారత్ ఎక్కడా తగ్గేదే లేదని, అసలు ఆగేదే లేదని మోడీ ధీమా వ్యక్తం చేశారు. మన దేశ ప్రాచీన వైభవాన్ని గుర్తుచేస్తూ.. ఒకప్పుడు భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటికీ నాయకత్వం వహించేదని, అయితే విదేశీ దోపిడీదారుల పాలనలో దేశాన్ని దారుణంగా దోచుకున్నారని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శనం చేసిన మన దేశంలో ఉన్న గొప్ప గ్రంథాలయాలను కూడా తగలబెట్టారని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందను గుర్తుచేసుకుంటూ.. 'ఏదో ఒక రోజు ఒక గొప్ప భారత్ పుట్టుకొస్తుంది' అని వివేకానంద చెప్పిన మాటలను ప్రస్తావించారు.

# సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి..





**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి:** తెలియని వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలు,ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని మిర్యాలగూడ వన్ టౌన్ సబ్ ఇనస్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు.కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మిర్యాలగూడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు విద్యార్థులకు సైబర్ నేరాల స్వభావం, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఆన్‌లైన్ మోసాలు,ఫేక్ కాల్స్,ఫిషింగ్ లింకులు,ఓటీపీ మోసాలు,సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలు,బ్యాంకింగ్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆయన సూచించారు.ఓటిపి ఏటీఎం పిన్,పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు అపరిచిత వ్యక్తులకు తెలియజేయకూడదని, అనుమానాస్పద లింకులను తెరువవద్దని తెలిపారు.సైబర్ మోసానికి గురైన వెంటనే సంబంధిత అధికారులకు 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మల్లిరెడ్డి భీమార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. కార్యక్రమానంతరం సైబర్ నేరాల బారిన పడకుండా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగరాజు, రవీందర్,లింగరాజు,పోలీస్ శాఖ అధికారులు శ్రీనివాస్, సైదులు,ప్రసాద్ లతో పాటు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు..

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి చేపట్టిన నిరసన మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జంతర్ మంతర్ వైపు వెళ్తున్న ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అడ్డుకోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. దీంతో ప్రియాంక సహా పలువురు మహిళా నేతలు, కార్యకర్తలో నేలపై పడుకొని నిరసన తెలిపారు.ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను రద్దు చేయాలని ఇండియా కూటమి డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్లతో బుధవారం జంతర్ మంతర్ వద్ద నిరసనకు పిలుపునిచ్చింది. మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో సాగర్ రత్నలో లంచ్ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహ ప్రతిపక్ష ఎంపీలు జంతర్ మంతర్ వైపు బయలుదేరారు. జంతర్ మంతర్‌కు సుమారు 100 మీటర్ల ముందు ప్రతిపక్ష ఎంపీలు ప్రయాణిస్తున్న బస్సులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎంపీలు బస్సుల నుంచి బయటకు వచ్చి నిరసనకు దిగారు .కొంతమంది కాంగ్రెస్ ఎంపీలు బస్సుల పైకి ఎక్కి నినాదాలు చేశారు . ప్రియాంక గాంధీ కూడా రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడంతో నిరసన ప్రదేశం వద్ద ఉద్రిక్తత నెలకొంది. నిరసన కొనసాగుతున్న సమయంలో పోలీసులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ రెండు రోజుల్లో రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఇది మూడోసారి.




# ఢిల్లీ కి బయలుదేరిన బీసీ శ్రేణులు...

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణలో ఎస్సీ,ఎస్టీ లతోపాటు ఓబీసీ కాలమును కూడా చేర్చాల్సిందేనని డిమాండ్ చేస్తు అక్టోబర్ 8న ఢిల్లీ లోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జరిగే జాతీయ ఓబీసీ సమావేశానికి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీ కి తెలంగాణ ఎక్స్ప్రెస్ లో బయలుదేరి వెళ్లినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ వెల్లడించారు.ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం ఓబిసి కులగణన చేపడతామని హామీ ఇచ్చి ఈరోజు ఆ యొక్క హామీని విస్మరించిందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సినటువంటి మిగతా పార్టీలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని అన్నారు.బీసీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉన్న బీసీల సమస్యలు తీరడం లేదన్నారు.బీసీల జనాభా ఎంతో తేలితేనే వారికి విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో నిష్పత్తి ప్రకారం వాటా దక్కుతుందని అన్నారు.బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, యువజన సంఘం అధ్యక్షుడు కనకాల శ్యామ్,కూర్మ మహిళా సంఘం అధ్యక్షురాలు మణి మంజరి,బండిగారి రాజు,గౌతమి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం తీరుపై భట్టి విక్రమార్క ఫైర్..



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** దేశంలో ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల సంఘం పనితీరుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన నగరంలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే, తదితరులు వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు జరుగుతున్న పరిణామాలపై లేవనెత్తిన అంశాలు ఇప్పుడు వాస్తవమని రుజువయ్యాయని ఆయన పేర్కొన్నారు.

**సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్..**

ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే తన పదవికి రాజీనామా చేసి తప్పుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం ఎలాంటి పక్షపాతం లేకుండా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తుందనే నమ్మకాన్ని దేశ ప్రజల్లో తిరిగి కల్పించేందుకు ఈసీ తన విశ్వసనీయతను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని భట్టి వక్రమార్క స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఈ విధంగా వ్యవహరించేలా చేయడంలో బాధ్యత వహించాల్సిన బీజేపీ ప్రభుత్వం కూడా దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిప్యూటీ సీఎం విమర్శించారు. ఇన్నాళ్లు ఈ ఆరోపణలన్నీ కేవలం రాజకీయ ప్రకటనలు అని చెబుతూ వచ్చారని, కానీ ఇప్పుడు అన్నీ నిజమని తేలిపోయాయని భట్టి మండిపడ్డారు.

## సంపాదకీయం




# ప్రజాస్వామ్యానికి ఇది ఎంతటి ముప్పు?

ఎన్నికలు అంటే కేవలం ఓటింగ్ రోజు జరిగే ప్రక్రియ కాదు. ఓటరు జాబితా తయారీ నుంచి ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశలో పారదర్శకత, నిష్పాక్షికత, విశ్వసనీయత ఉండాలి. ముఖ్యంగా ఓటరు జాబితాలో ఒకరి పేరు ఉండటం అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాథమిక హక్కుకు సంబంధించిన అంశం. అలాంటి ఓటరు పేరును అక్రమంగా తొలగించేందుకు నకిలీ దరఖాస్తులు ఉపయోగించారనే ఆరోపణలు రావడం అత్యంత తీవ్రమైన విషయం. 'ఫామ్-7' పేరుతో ఓట్ల తొలగింపు కుట్ర జరిగిందన్న ఆరోపణలు నిజమైతే.. అది ఒక వ్యక్తి ఓటు హక్కుపై దాడి మాత్రమే కాదు, మొత్తం ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతను ప్రశ్నించే అంశంగా మారుతుంది. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించేందుకు సంబంధిత నిబంధనల ప్రకారం అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరించే విధానం ఉంటుంది. అయితే ఆ ప్రక్రియను దుర్వినియోగం చేసి, ఓటు హక్కు కలిగిన వ్యక్తుల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించేందుకు తప్పుడు వివరాలతో దరఖాస్తులు సమర్పిస్తే.. అది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన పరిణామమే. రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల జాబితాను ప్రభావితం చేయాలని ఎవరైనా ప్రయత్నిస్తే, అది ఏ పార్టీకి సంబంధించిన అంశమైనా కఠినంగా విచారణ జరగాల్సిందే. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఉంది. ఓటర్ల జాబితాలో ఒకరి పేరు తొలగించడం అంత చిన్న విషయం కాదు. ఎన్నికల రోజున ఓటు వేయడానికి వెళ్లిన వ్యక్తికి తన పేరు జాబితాలో లేదని తెలిసినప్పుడు కలిగే నష్టం తిరిగి పూడ్చలేనిది. ఒకసారి ఎన్నిక పూర్తయిన తర్వాత.. ఆ వ్యక్తి తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కోల్పోతాడు. అందుకే ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి దరఖాస్తును అత్యంత జాగ్రత్తగా పరిశీలించాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపై ఉంటుంది. 'ఫామ్-7' దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలు వచ్చిన సందర్భంలో అసలు ప్రశ్న ఎవరు దరఖాస్తు చేశారు? ఎలాంటి ఆధారాలు సమర్పించారు? సంబంధిత ఓటరుకు నోటీసు ఇచ్చారా? ఆ వ్యక్తి నిజంగా ఆ చిరునామాలో లేడని ఎలా నిర్ధారించారు? ఒకే వ్యక్తి లేదా ఒకే డిజిటల్ వనరు నుంచి భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయా? ఒకే విధమైన మొబైల్ నంబర్లు, ఈమెయిల్ వివరాలు లేదా ఇతర సమాచారాన్ని ఉపయోగించారా? అనే అంశాలను అధికారులు పరిశీలించాలి. అదేవిధంగా ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపులో అధికారులు తమ విధులను నిబంధనల ప్రకారం నిర్వహించారా లేదా అన్నది కూడా విచారణలో తేలాలి. దరఖాస్తు వచ్చిందన్న కారణంతోనే ఓటరు పేరును తొలగించడం సరైన విధానం కాదు. ప్రతి అభ్యంతరానికి వెనుక ఉన్న వాస్తవాన్ని పరిశీలించాలి. ఓటరు నిజంగా ఆ చిరునామాలో ఉన్నాడా? అతను మరణించాడా? శాశ్వతంగా వేరే ప్రాంతానికి మారిపోయాడా? ఒకే వ్యక్తికి బహుళ నమోదులు ఉన్నాయా? వంటి అంశాలపై నిర్ధారణ అవసరం. ఇలాంటి ఆరోపణలు రాజకీయంగా మరింత సున్నితమైనవి. ఎన్నికల సమయంలో ఒక పార్టీ మరొక పార్టీపై ఆరోపణలు చేయడం కొత్త విషయం కాదు. కానీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఆరోపణలను కేవలం రాజకీయ విమర్శలుగా కొట్టిపారేయడం కూడా సరైంది కాదు. అదే సమయంలో ఆరోపణ వచ్చిందని వెంటనే దాన్ని నిజమని ప్రచారం చేయడం కూడా బాధ్యతారాహిత్యమే. నిజం ఏదో అధికారిక దర్యాప్తులో తేలాలి. ఆధారాలు ఉంటే వాటిని బహిర్గతం చేయాలి. ఆరోపణలు నిరాధారమైతే ప్రజల్లో అనవసర భయాందోళనలు కలగకుండా స్పష్టత ఇవ్వాలి. ఈ విషయంలో ఎన్నికల సంఘం పాత్ర అత్యంత కీలకం. ఓటర్ల జాబితాపై ప్రజల్లో నమ్మకం తగ్గితే ఎన్నికల ఫలితాలపైనా అనుమానాలు మొదలవుతాయి. అందుకే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చాల్సిన అవసరం ఉంది. ఒకరి పేరును తొలగించే ముందు సంబంధిత ఓటరుకు సమాచారం అందేలా వ్యవస్థ ఉండాలి. అభ్యంతరం ఉంటే స్పందించేందుకు తగిన అవకాశం ఇవ్వాలి. ఫిర్యాదుల పరిష్కారానికి సులభమైన మార్గాలు అందుబాటులో ఉండాలి. సాంకేతిక పరిజ్ఞానం కూడా ఈ విషయంలో కీలక పాత్ర పోషించగలదు. ఒకే వ్యక్తి నుంచి అసాధారణ సంఖ్యలో ఓట్ల తొలగింపు దరఖాస్తులు వస్తే వాటిని ఆటోమేటిక్‌గా ఫ్లాగ్ చేసే వ్యవస్థ ఉండాలి. ఒకే చిరునామా, మొబైల్ నంబర్ లేదా ఇతర వివరాలతో భారీ సంఖ్యలో దరఖాస్తులు నమోదైతే వాటిని ప్రత్యేకంగా పరిశీలించాలి. అయితే టెక్నాలజీని ఉపయోగించడం మాత్రమే సరిపోదు. తుది నిర్ణయం తీసుకునే ముందు మానవీయ పరిశీలన, ఫీల్డ్ వెరిఫికేషన్ కూడా ఉండాలి. ప్రజల పాత్ర కూడా ఇక్కడ చాలా ముఖ్యం. ఎన్నికలు దగ్గరపడే సమయంలో మాత్రమే ఓటరు జాబితాను పరిశీలించడం కాకుండా ప్రతి పౌరుడు తన పేరు జాబితాలో ఉందో లేదో ముందుగానే నిర్ధారించుకోవాలి. చిరునామా మారితే వివరాలను సరిచేయాలి. కుటుంబ సభ్యుల పేర్లు కూడా పరిశీలించాలి. పేరు తొలగింపుపై అనుమానం ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలి. రాజకీయ పార్టీల కార్యకర్తలు కూడా తమ అనుచరుల పేర్లు మాత్రమే కాకుండా ప్రజలందరి ఓటు హక్కును గౌరవించే బాధ్యత తీసుకోవాలి. అసలు ప్రజాస్వామ్య పోటీ బ్యాలెట్ బాక్స్ వద్ద జరగాలి. ఓటర్ల జాబితాను మార్చడం ద్వారా ప్రత్యర్థి ఓటర్లను తగ్గించడం, తమకు అనుకూలంగా జాబితాను మలచడం వంటి ఆలోచనలకు ప్రజాస్వామ్యంలో స్థానం ఉండకూడదు. ఒక ఓటు కూడా చిన్నది కాదు. ఒక ఓటు ఒక పౌరుడి హక్కు, అతని గొంతు, అతని రాజకీయ భాగస్వామ్యం. అందువల్ల 'నకిలీ ఫామ్-7' ఆరోపణలపై రాజకీయ దుమారం కంటే వాస్తవాల వెలికితీత ముఖ్యం. ఎక్కడైనా నకిలీ దరఖాస్తులు, తప్పుడు వివరాలు, ఉద్దేశపూర్వక ఓట్ల తొలగింపు ప్రయత్నాలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో నిరాధార ఆరోపణలతో ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు పెంచకుండా బాధ్యతాయుతమైన రాజకీయ చర్చ జరగాలి. ఎన్నికల విశ్వసనీయతను కాపాడటం ఎన్నికల సంఘం ఒక్కటే బాధ్యత కాదు. రాజకీయ పార్టీలు, అధికారులు, అభ్యర్థులు, మీడియా, చివరకు ప్రతి ఓటరూ ఇందులో భాగస్వాములే. ఓటు హక్కును కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే. ఓటర్ల జాబితాలో ఒక్క పేరు కూడా అన్యాయంగా తొలగిపోకుండా చూడటం.. రాబోయే ఎన్నికల ముందు మన ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత ముఖ్యమైన పరీక్ష.

# హైదరాబాద్‌కు నీటి పరీక్ష..

## నీటి కోసం ట్యాంకర్లే దిక్కవుతున్న నగరం

హైదరాబాద్‌లో వేసవి రాకముందే నీటి కష్టాల సంకేతాలు కనిపిస్తున్నాయి. తక్కువ వర్షపాతం, వేగంగా పడిపోతున్న భూగర్భ జలాలు, పెరుగుతున్న జనాభా, నిర్మాణాలు, గేటెడ్ కమ్యూనిటీల కారణంగా వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ భారీగా పెరిగింది. గతేడాది రోజుకు 3 వేలుగా ఉన్న ట్యాంకర్ల బుకింగ్స్ ప్రస్తుతం 6 వేలకు చేరగా.. ఒకే రోజు 6,700 బుకింగ్స్ రావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్, వెస్ట్ జోన్‌లో బోర్లు ఎండిపోవడంతో ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయాయి. జలమండలి అదనపు ఫిల్లింగ్ పాయింట్లు, జీపీఎస్ ట్రాకింగ్, ట్యాంకర్ల సంఖ్య పెంపు వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ.. ఇవి తాత్కాలిక పరిష్కారాలే. చెరువుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీచార్జ్, నీటి పునర్వినియోగంపై దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం.

**హైదరాబాద్‌లో ముందస్తు నీటి సంక్షోభ సంకేతాలు**
**ట్యాంకర్ల బుకింగ్స్ పెరిగాయి.. నీటి కష్టాలు మొదలయ్యాయి**
**ట్యాంకర్లు తాత్కాలిక పరిష్కారం.. నీటి సంరక్షణే శాశ్వత మార్గం**







హైదరాబాద్‌లో వేసవి రాకముందే నీటి సమస్య తీవ్రతరం అవుతోంది. తక్కువ వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు వేగంగా పడిపోవడంతో బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో నగరంలో వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే వారి సంఖ్య భారీగా పెరిగింది. ముఖ్యంగా ఐటీ కారిడార్, వెస్ట్ జోన్‌లో డిమాండ్ ఎక్కువగా ఉంది. గతేడాదితో పోలిస్తే ట్యాంకర్ల బుకింగ్స్ రెట్టింపవడం రాబోయే రోజుల్లో నీటి పరిస్థితిపై ఆందోళన కలిగిస్తోంది. నగరంలో పెరుగుతున్న నిర్మాణాలు, గేటెడ్ కమ్యూనిటీలు, జనాభా కారణంగా నీటి వినియోగం భారీగా పెరిగింది. మరోవైపు వర్షపాతం లోటుతో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఫలితంగా గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ నుంచి కూకట్‌పల్లి, మియాపూర్, బంజారాహిల్స్ వరకు ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది. జలమండలి సరఫరాను పెంచుతున్నప్పటికీ.. సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం అవసరమవుతోంది. హైదరాబాద్‌లో నీటి కొరతకు ట్యాంకర్లు తాత్కాలిక ఉపశమనంగా మారాయి. రోజువారీ ట్యాంకర్ బుకింగ్స్ భారీగా పెరగడం, కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు పదుల మీటర్ల లోతుకు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. వేసవిలో పరిస్థితి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల రీచార్జ్‌పై ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. నీటి కోసం ట్యాంకర్ల వైపు చూస్తున్న హైదరాబాద్ భవిష్యత్తుపై ముందస్తు హెచ్చరికలు అందుతున్నాయి. వర్షాలు తగ్గడం ఒకవైపు.. నగర విస్తరణ మరోవైపు భూగర్భ జలాలపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. చెరువులు, కుంటలు, సహజ నీటి వనరులను కాపాడటంతో పాటు ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టకపోతే నీటి సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. 6,700 ట్యాంకర్ బుకింగ్స్.. పడిపోతున్న భూగర్భ జలాలు.. పెరుగుతున్న నీటి డిమాండ్ హైదరాబాద్ ఎదుర్కొంటున్న నీటి సవాలుకు అద్దం పడుతున్నాయి. జలమండలి తక్షణ సరఫరా చర్యలు చేపడుతున్నా, నగర నీటి అవసరాలను భవిష్యత్తులో తీర్చాలంటే నీటి వనరుల సంరక్షణ, రీసైక్లింగ్, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్, గ్రౌండ్‌వాటర్ రీచార్జ్ వంటి అంశాలపై సమగ్ర విధానం అవసరం. వేసవి ఇంకా మొదలు కాకముందే హైదరాబాద్‌లో నీటి డిమాండ్ రికార్డు స్థాయికి చేరింది. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం, కొత్త నిర్మాణాలు పెరగడం వల్ల ట్యాంకర్లే అనేక ప్రాంతాలకు ప్రధాన నీటి వనరుగా మారుతున్నాయి. ఈ పరిస్థితిని కేవలం ట్యాంకర్ల సంఖ్య పెంచడం ద్వారా ఎదుర్కోలేం. నీటిని సరఫరా చేయడంతో పాటు నీటి వనరులను పెంచే చర్యలే శాశ్వత పరిష్కారం.

వేసవి ఇంకా పూర్తిగా ప్రారంభం కాలేదు. ఎండలు తీవ్రతరం కాలేదు. అయినా హైదరాబాద్‌లో నీటి కష్టాల సంకేతాలు మాత్రం ఇప్పటి నుంచే కనిపిస్తున్నాయి. నగరంలో పెరుగుతున్న వాటర్ ట్యాంకర్ల బుకింగ్స్ పరిస్థితి ఎంత ఆందోళనకరంగా మారిందో స్పష్టంగా చెబుతోంది. గతేడాది ఇదే సమయంలో రోజుకు సుమారు 3 వేల ట్యాంకర్లకు డిమాండ్ ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 6 వేలకు చేరింది. ఈ నెల 5న ఏకంగా 6,700 ట్యాంకర్ల బుకింగ్స్ రావడం నగరంలో నీటి అవసరం ఏ స్థాయికి చేరిందో తెలియజేస్తోంది. వేసవి ప్రారంభానికి ముందే ఈ పరిస్థితి ఉంటే.. రాబోయే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తోంది. హైదరాబాద్ నీటి సమస్యకు ఒక్క కారణం లేదు. తక్కువ వర్షపాతం, భూగర్భ జలాల పడిపోవడం, పెరుగుతున్న జనాభా, వేగంగా విస్తరిస్తున్న నగరం, భారీ నిర్మాణాలు, గేటెడ్ కమ్యూనిటీలు, కమర్షియల్ భవనాలు.. ఇలా అనేక కారణాలు కలిసి ప్రస్తుత పరిస్థితిని తీసుకొచ్చాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సమయంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడంతో భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడింది. వర్షాలు తక్కువగా పడటంతో భూమిలోకి చేరాల్సిన నీటి పరిమాణం తగ్గిపోయింది. మరోవైపు నగరంలో బోర్ల ద్వారా నీటిని అధికంగా తోడుతుండటంతో భూగర్భ జలమట్టాలు వేగంగా పడిపోతున్నాయి. ఈ పరిస్థితి ముఖ్యంగా హైదరాబాద్ వెస్ట్ జోన్‌లో తీవ్రంగా కనిపిస్తోంది. గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట్, మణికొండ ప్రాంతాల్లో ఐటీ సంస్థలు, భారీ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, కొత్త నిర్మాణాలు విపరీతంగా పెరిగాయి. దీంతో నీటి అవసరం కూడా అదే స్థాయిలో పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు 100 మీటర్ల లోతుకు పడిపోవడంతో బోర్లు పనిచేయని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా ఇళ్ల నుంచి ఐటీ కంపెనీల వరకు అనేక వర్గాలు ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోంది. నగరంలోని మొత్తం ట్యాంకర్ల డిమాండ్‌లో దాదాపు 80 శాతం వెస్ట్ జోన్ నుంచే వస్తుండటం సమస్య తీవ్రతను అర్థం చేసుకోవడానికి సరిపోతుంది. రాయదుర్గం, అయ్యప్ప సొసైటీ, టీఎన్‌జీవోస్ కాలనీల్లో కమర్షియల్, డొమెస్టిక్ అవసరాలకు ట్యాంకర్ల కొరత కనిపిస్తోంది. మరోవైపు కూకట్‌పల్లి, నిజాంపేట్, ప్రగతినగర్, మియాపూర్ వంటి నార్త్‌వెస్ట్ ప్రాంతాల్లో జనసాంద్రత ఎక్కువగా ఉండటంతో నీటి డిమాండ్ పెరుగుతోంది. పైప్‌లైన్ వ్యవస్థ ఉన్నప్పటికీ వేల సంఖ్యలో ట్యాంకర్ల అవసరం ఏర్పడటం నగర నీటి మౌలిక వసతులపై పెరుగుతున్న ఒత్తిడిని సూచిస్తోంది. భూగర్భ జలాల గణాంకాలు పరిస్థితిని మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. హైదరాబాద్ జిల్లాలో గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్‌లో సగటు భూగర్భ జలమట్టం 6.46 మీటర్ల మేర లోతుకు పడిపోయింది. గతేడాది సెప్టెంబర్‌లో జిల్లా సగటు నీటిమట్టం 3.55 మీటర్ల వద్ద ఉండగా.. ఈ ఏడాది 10.01 మీటర్లకు చేరింది. కొన్ని ప్రాంతాల్లో పతనం మరింత తీవ్రమైంది. నేచర్‌క్యూర్ హాస్పిటల్ వద్ద గతేడాది 1.16 మీటర్లుగా ఉన్న నీటిమట్టం ఈ ఏడాది 34.99 మీటర్లకు పడిపోయింది. మారేడ్‌పల్లిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ వద్ద 3.10 మీటర్ల నుంచి 17.83 మీటర్లకు, ఖైరతాబాద్‌లో 2.04 మీటర్ల నుంచి 11.27 మీటర్లకు నీటిమట్టం దిగజారింది. రంగారెడ్డి జిల్లాలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. గతేడాది సెప్టెంబర్‌లో జిల్లా సగటు భూగర్భ జలమట్టం 6.31 మీటర్ల లోతులో ఉండగా.. ఈ ఏడాది 11.74 మీటర్లకు పడిపోయింది. హయత్‌నగర్‌లో 6.96 మీటర్ల నుంచి 19.98 మీటర్లకు, ఇబ్రహీంపట్నంలో 14.25 మీటర్ల నుంచి 24.37 మీటర్లకు నీటిమట్టం పడిపోయింది. చేవెళ్లలో 8.72 మీటర్లు, అబ్దుల్లాపూర్‌మెట్‌లో 6.89 మీటర్ల మేర తగ్గడం కూడా ఆందోళన కలిగిస్తోంది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోనూ సగటున 6.30 మీటర్ల మేర భూగర్భ జలాలు పడిపోయాయి. మేడిపల్లిలో గతేడాది 9.77 మీటర్లుగా ఉన్న నీటిమట్టం ఈ ఏడాది 22.79 మీటర్లకు చేరింది. దుండిగల్--గండిమైసమ్మలో 9.85 మీటర్ల నుంచి 20.08 మీటర్లకు, ఉప్పల్‌లో 6.13 మీటర్ల నుంచి 14.85 మీటర్లకు, మేడ్చల్‌లో 3.05 మీటర్ల నుంచి 11.17 మీటర్లకు నీటిమట్టం పడిపోయింది. ఈ గణాంకాలు చూస్తే సమస్య కేవలం ట్యాంకర్ల డిమాండ్ పెరగడం కాదని.. నగర భూగర్భ జల వ్యవస్థే తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని అర్థమవుతోంది. సెంట్రల్ హైదరాబాద్‌లోనూ పరిస్థితి భిన్నంగా లేదు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఎక్కువగా ఉండటంతో నీటి అవసరం పెరిగింది. కేబీఆర్ పార్క్ పరిసరాల్లో వన్‌వే ట్రాఫిక్ కారణంగా ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యం కావడం మరో సమస్యగా మారింది. అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాల్లో హాస్టళ్లు, షాపులు అధికంగా ఉండటంతో ట్యాంకర్ల కోసం ప్రజలు రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ముషీరాబాద్, చిలకలగూడ ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీల్లోనూ సాధారణ రోజుల కంటే రెట్టింపు ట్యాంకర్లను బుక్ చేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. జలమండలి ఇప్పటికే సమస్యను ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టింది. నగరవ్యాప్తంగా 1,250కి పైగా ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజూ వేల సంఖ్యలో ట్రిప్పులు నడుస్తున్నాయి. కొన్ని లెక్కల ప్రకారం రోజుకు 12 వేల నుంచి 15 వేల వరకు ట్రిప్పులు జరుగుతున్నాయి. అయినప్పటికీ డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా చేయడం సవాలుగా మారింది. బంజారాహిల్స్, కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ కారణంగా ఆలస్యం తగ్గించేందుకు అదనపు వాటర్ ఫిల్లింగ్ పాయింట్లు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించడం తక్షణ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్య. అలాగే ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల అసోసియేషన్లతో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయడం కూడా వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా కీలక నిర్ణయం. డొమెస్టిక్ కోటా కింద బుక్ చేసిన ట్యాంకర్లను బ్లాక్ మార్కెట్‌లో కమర్షియల్ అవసరాలకు మళ్లించకుండా జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టం చేయడం కూడా అవసరమైన చర్యే. నీటి కొరత సమయంలో కొందరు అక్రమంగా లాభపడకుండా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అయితే ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది. ట్యాంకర్ల సంఖ్య పెంచడం ఎంతకాలం పరిష్కారం? ఈరోజు బోరు ఎండిపోతే ట్యాంకర్ తెప్పించుకోవచ్చు. కానీ భూగర్భ జలాలు నిరంతరం తగ్గిపోతే రేపు ట్యాంకర్లకు నీరు ఎక్కడి నుంచి వస్తుంది? నగరంలోని నీటి వనరులు పునరుత్పత్తి కాకుండా కేవలం వినియోగం పెంచుకుంటూ పోతే ఒక దశలో ట్యాంకర్లు కూడా సమస్యను పరిష్కరించలేని పరిస్థితి వస్తుంది. కాబట్టి ఇది కేవలం వేసవి నీటి సమస్యగా కాకుండా హైదరాబాద్ భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశంగా చూడాలి. హైదరాబాద్ నగర అభివృద్ధి వేగం చూస్తే నీటి ప్రణాళిక కూడా అదే వేగంతో ముందుకు సాగాలి. కొత్త అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు ఇచ్చేటప్పుడు నీటి లభ్యతను కూడా ప్రధాన ప్రమాణంగా పరిగణించాలి. వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు కాగితాలపైనే కాకుండా వాస్తవంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది అధికారులు నిరంతరం తనిఖీ చేయాలి. భవనాల్లో గ్రే వాటర్ రీసైక్లింగ్, నీటి పునర్వినియోగం, రీచార్జ్ పిట్స్ వంటి వ్యవస్థలను తప్పనిసరి చేయాలి. అదే సమయంలో నగరంలోని చెరువులు, కుంటలు, నాలాలు, సహజ నీటి ప్రవాహ మార్గాలను కాపాడాలి. వర్షం పడినప్పుడు నీరు వెంటనే నగరం బయటకు వెళ్లిపోకుండా.. భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలి. చెరువులను ఆక్రమణల నుంచి కాపాడటమే కాకుండా వాటి క్యాచ్‌మెంట్ ప్రాంతాలను కూడా రక్షించాలి. నగరంలోని ప్రతి వర్షపు చుక్కను ఒక వనరుగా చూడాల్సిన సమయం వచ్చింది. ప్రజల బాధ్యత కూడా అంతే ముఖ్యం. నీటి కొరత ఉన్నప్పుడు మాత్రమే పొదుపు గురించి మాట్లాడటం కాకుండా ప్రతి రోజూ నీటిని జాగ్రత్తగా వినియోగించాలి. లీకేజీలను వెంటనే సరిచేయాలి. అవసరం లేని నీటి వినియోగాన్ని తగ్గించాలి. అపార్ట్‌మెంట్లు, కాలనీలు, కార్యాలయాలు తమ స్థాయిలో నీటి సంరక్షణ ప్రణాళికలు రూపొందించుకోవాలి. ప్రభుత్వం మాత్రమే నీటి సమస్యను పరిష్కరించలేదు; ప్రజలు, సంస్థలు, నిర్మాణ రంగం, స్థానిక సంస్థలు కలిసి పనిచేయాలి. హైదరాబాద్ ఒక అంతర్జాతీయ నగరంగా ఎదుగుతోంది. కానీ నగర అభివృద్ధికి అసలు కొలమానం ఎత్తైన భవనాలు, ఐటీ కంపెనీలు, ఫ్లైఓవర్లు మాత్రమే కాదు. ప్రజలకు నిరంతరం తాగునీరు అందుతోందా? భవిష్యత్ తరాలకు నీటి భద్రత ఉందా? అన్నదే నిజమైన ప్రశ్న. వేసవి రాకముందే 6,700 ట్యాంకర్ల బుకింగ్స్ రావడం ఒక హెచ్చరిక. ఇది కేవలం ఒక రోజు గణాంకం కాదు.. రాబోయే నీటి సంక్షోభానికి ముందస్తు సంకేతం. ఇప్పుడు ప్రభుత్వం తక్షణ చర్యలతో పాటు దీర్ఘకాలిక ప్రణాళికపై దృష్టి పెట్టాలి. భూగర్భ జలాల రీచార్జ్, చెరువుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, నీటి పునర్వినియోగం, సమర్థవంతమైన పైప్‌లైన్ వ్యవస్థ, ట్యాంకర్ల పారదర్శక నిర్వహణ.. ఇవన్నీ కలిపిన సమగ్ర నీటి విధానం అవసరం. లేకపోతే ప్రతి వేసవిలో ఇదే కథ పునరావృతమవుతుంది. ట్యాంకర్ల సంఖ్య పెరుగుతుంది.. బుకింగ్స్ కోసం ప్రజలు గంటల తరబడి ఎదురుచూస్తారు.. బోర్లు మరింత లోతుకు వెళ్తాయి.. నీటి కోసం ఖర్చు పెరుగుతుంది. చివరకు నీరు అందుబాటులో ఉన్నవారికి, లేనివారికి మధ్య అంతరం పెరుగుతుంది. అందుకే ఇప్పుడే మేల్కొనాలి. హైదరాబాద్‌కు ట్యాంకర్లు కావాలి.. కానీ అంతకంటే ముందుగా నీటిని నిల్వ చేసుకునే నగరంగా హైదరాబాద్ మారాలి. నీటిని వెతుక్కునే నగరం కాకుండా.. ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టుకుని భవిష్యత్ తరాలకు భరోసా ఇచ్చే నగరంగా మార్చడం ప్రభుత్వానికే కాదు, ప్రతి హైదరాబాద్ వాసి బాధ్యత.

సంపదకియం పేజీలో రచనలు పంపవలసిన వాట్సాప్ నంబర్ మెయిల్ ఐడి 9951512539
flashindia999@gmail.com

# సీఎంగా మొదలై ప్రధాని వరకు..

**ఢిల్లీ :** ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటూ, మైలురాయిని చేరుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం న్యూఢిల్లీలోని సరోజినీ నగర్‌లోని శ్రీ వినాయక మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత నిష్టతో, అంకితభావంతో దేశానికి సేవ చేస్తానని ఆయన తన సంకల్పాన్ని మరోసారి పునరుద్ధరించుకున్నారు. ఈ మైలురాయి ప్రయాణం వెనుక ఒక పెద్ద చరిత్రే ఉంది. 2001 అక్టోబర్ 7న నరేంద్ర మోడీ తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత గుజరాత్‌లో మూడుసార్లు ప్రజల నుంచి తిరుగులేని మెజారిటీ సాధించి, అక్కడి నుంచి 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని చారిత్రాత్మక విజయపథంలో నడిపించారు. నాటి నుంచి నేటి వరకు వరుసగా మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా గెలిచి, బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్ల పాటు నిరంతర నాయకత్వాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు గతేడాదే కేంద్ర కేబినెట్ కూడా ప్రధానమంత్రి మోడీని అభినందిస్తూ ఒక ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. ఇది కేవలం ఒక రొటీన్ పొగడ్త మాత్రమే కాదు, 'దేశమే ప్రథమం, పౌరులే ప్రథమం' అనే సిద్ధాంతంతో మోడీ సాగించిన ఒక అసాధారణమైన ప్రయాణానికి ప్రతీక. గుజరాత్‌లో సాధించిన మూడు భారీ విజయాలు, ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా పొందిన ప్రజల మద్దతు.. ఆయనపై దేశ ప్రజలకు ఉన్న చెక్కుచెదరని నమ్మకానికి నిదర్శనం. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన చూపిన నాయకత్వ పటిమకు, ఆ తర్వాత భారత్‌కు మోడీ అందిస్తున్న నాయకత్వానికి ఉన్న అనుబంధాన్ని పది ముఖ్యమైన అంశాలు స్పష్టంగా తెలియజేస్తాయి. 'గుజరాత్ నుంచి భారత్ వరకు.. వికసించిన అభివృద్ధి విజన్' అనే కేబినెట్ తీర్మానం.. మోడీ గుజరాత్‌లో విజయవంతంగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశస్థాయికి ఎలా తీసుకెళ్లారో వివరిస్తుంది. గుజరాత్‌లో పౌరుల ఫిర్యాదులను స్వయంగా వినేందుకు మోడీ ప్రారంభించిన 'స్వాగత్' కార్యక్రమానికి 2010లోనే ఐక్యరాజ్యసమితి పబ్లిక్ సర్వీస్ అవార్డు వచ్చింది. అదే స్ఫూర్తితో కేంద్రంలో 'ప్రగతి' ని తీసుకొచ్చారు. దీని ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలను ఒకే వేదికపైకి తెచ్చి, నిలిచిపోయిన ప్రాజెక్టులను సమీక్షించడం, అడ్డంకులను తొలగించడం మరియు పనులను వేగవంతం చేయడం సాధ్యపడింది. అభివృద్ధి, సాంస్కృతిక ఆత్మవిశ్వాసం, పర్యావరణ బాధ్యతలను మోడీ విజన్ ఏ విధంగా ఒకే తాటిపైకి తెస్తుందో కూడా ఈ తీర్మానం ప్రముఖంగా పేర్కొంది. గుజరాత్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పర్యావరణ శాఖ నుంచి మొదలైన వాతావరణ మార్పుల పోరాటం.. నేడు దేశవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన విస్తరణకు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు దారితీసింది. అంతేకాకుండా యోగా, తృణధాన్యాల ప్రచారం (మిల్లెట్స్), కాశీ విశ్వనాథ్ ధామ్ పునర్నిర్మాణం, రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ వంటి ఘట్టాలు భారతదేశానికి తన సొంత వారసత్వంతో ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేశాయి. 2047 నాటికి సమృద్ధిగా, స్వయంసమృద్ధిగా, సంపూర్ణంగా అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలనే ఆయన కల కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలనే పిలుపుతో ఈ కేబినెట్ తీర్మానం ముగుస్తుంది. మరోవైపు, పీఎం మోడీ ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# ఎస్సీ రోస్టర్‌లో మార్పులు చేస్తే ఉద్యమం తప్పదు

**సికింద్రాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఎస్సీ వర్గీకరణలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు సముచిత వాటా లభించలేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ రోస్టర్ పాయింట్లలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం రాత్రి నిర్వహించిన ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్లను పెంచి, వర్గీకరణకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా లెక్కలు పూర్తయిన అనంతరం ఎస్సీ రిజర్వేషన్లను పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత రోస్టర్ సవరణ పేరుతో మరో వివాదానికి అవకాశం కల్పించడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. కుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం సాధన కోసం మాలలు సహా అన్ని సామాజిక వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని, సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వచ్చే మార్చిలో 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలను కలుపుకుని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతల నిర్మూలనకు భవిష్యత్తులో ఉద్యమాలను కొనసాగిస్తామని మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాహుల్, ప్రియాంకపై ఎఫ్ఐఆర్

**ఢిల్లీ :** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఇండి కూటమి ఆధ్వర్యంలో నిన్న జరిగిన నిరసన ర్యాలీ విషయంలో కాంగ్రెస్ శ్రేణులగు బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు కీలక నేతలపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనుమతి లేకుండా ఆకాశవాణి కార్యాలయంలోకి బలవంతంగా ప్రవేశించారన్న ఆరోపణలపై అందిన ఫిర్యాదు ఆధారంగా ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు.

**నిన్న రాత్రి వరకు హైడ్రామా:**
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ నిన్న విపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వైపు నిన్న భారీ ర్యాలీ చేపట్టారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేతృత్వంలో పెద్ద ఎత్తున విపక్ష ఎంపీలు ఈ మార్చ్ లో పాల్గొన్నారు. ఈ క్రమంలో నీతి ఆయోగ్ కార్యాలయం సమీపంలోకి రాగానే బారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసులు ఎంపీలను అడ్డుకున్నారు. దాంతో వారు అక్కడే రోడ్డుపై బైఠాయించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ బారికేడ్లు ఎక్కి జాతీయ జెండాతో నిరసన తెలిపారు. విపక్ష ఎంపీలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలిస్తుండగా మిగతా ఎంపీలు అడ్డుకున్నారు. దీంతో అక్కడ తోపులాట, తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రాహుల్ గాంధీ, ప్రియాక గాంధీ సహా పలువురు ఎంపీలు పోలీసుల వలయాన్ని దాటుకుని ఆల్ ఇండియా రేడియో కార్యాలయం భవన ప్రాంగణంలోకి దూసుకుపోయారు. సీఈసీ రాజీనామా చేసే వరకు ఆకాశవాణి భవనం వీడేది లేదంటూ రాహుల్, ప్రియాంకతో పాటు కాంగ్రెస్ ఎంపీలు అక్కడే భీష్మించుకు కూర్చున్నారు. చివరకు రాత్రి 9 గంటల తర్వాత పోలీసులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ సహా పలువురు ఎంపీలను బలవంతంగా అదుపులోకి తీసుకుని రాత్రి 10 గంటలకు వాని విడిచిపెట్టారు.

# నాకు పెళ్లి కావడం లేదు..



**కర్ణాటక :** ఎకరాల కొద్దీ భూములున్నాయి.. వ్యవసాయం చేస్తున్నాడు.. అయినా పెళ్లి కావడం లేదట. అందుకే ఏకంగా ముఖ్యమంత్రినే కలిసి తన సమస్యను చెప్పుకున్నాడు ఓ గ్రామీణ రైతు యువకుడు. కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌ను కలిసిన ఆ యువకుడు.. ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేస్తోంది కదా.. మరో గ్యారంటీ కూడా తీసుకురావాలని కోరాడు. అదే పెళ్లిళ్ల గ్యారంటీ పథకం అంటూ తన మనసులోని మాట బయటపెట్టాడు. వ్యవసాయం చేస్తున్న తమలాంటి యువకులకు పెళ్లి సంబంధాలు రావడం లేదని, ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశాడు. ప్రస్తుతం ఈ యువకుడి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకప్పుడు ఎకరాల కొద్దీ భూమి ఉందంటే పెళ్లి సంబంధాల్లో అదొక ప్రధాన అర్హతగా ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. స్థిరమైన ఉద్యోగం, నెలవారీ ఆదాయం, పట్టణ జీవనంపై యువత, కుటుంబాలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నాయనే చర్చ జరుగుతోంది. వ్యవసాయంలో ఆదాయంపై అనిశ్చితి కూడా గ్రామీణ యువత పెళ్లిళ్లకు అడ్డంకిగా మారుతోందా? ఈ యువకుడి వినతితో మరోసారి చర్చ మొదలైంది. మొత్తంగా.. ఎకరాల కొద్దీ భూములు ఉండి, వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నా పెళ్లి సంబంధాలు రావడం లేదని ఓ గ్రామీణ రైతు యువకుడు ఏకంగా ముఖ్యమంత్రిని కలిసి తన సమస్యను చెప్పుకోవడం ఇప్పుడు వైరల్‌గా మారింది.. మరోవైపు వ్యవసాయంలో ఆదాయం స్థిరంగా లేకపోవడం, పంటలపై ఆధారపడాల్సి రావడం వంటి అంశాలు కూడా గ్రామీణ యువత పెళ్లిళ్లకు అడ్డంకిగా మారుతున్నాయా అనే చర్చ జరుగుతోంది. ఈ రైతు యువకుడి వినతి.. వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకున్న యువత ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను మరోసారి తెరపైకి తెచ్చింది.

# ఆల్డి ఫంక్షన్ల క్లాత్‌కు కేంద్రంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ

**సిరిసిల్ల,ఫ్లాష్ ఇండియా :** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు కేవలం నేత పరిశ్రమగా ఉన్న సిరిసిల్ల.. ప్రస్తుతం పెళ్లిళ్లు, ఆల్డి వంటి ఫంక్షన్లతో పాటు గణేష్ ఉత్సవాల్లో విరివిగా ఉపయోగించే వివిధ రకాల క్లాత్ ఉత్పత్తులకు కేంద్రంగా ఎదుగుతోంది. ప్రభుత్వ ఆర్డర్లతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఆర్డర్లు పెరగడంతో వేలాది మందికి ఉపాధి లభిస్తోంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ముంబై, సూరత్ తదితర ప్రాంతాల్లో జరిగే వివాహాలు, ఇతర శుభకార్యాల్లో ఉపయోగించే క్లాత్ ఉత్పత్తులకు సిరిసిల్ల నుంచి డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఉత్పత్తిదారులకు నిరంతరం పని లభిస్తోంది. వస్త్ర పరిశ్రమ అనేక కుటుంబాలకు కుటీర పరిశ్రమగా మారి, ఇంటి నుంచే ఉపాధి పొందే అవకాశాన్ని కల్పిస్తోంది.

**మహిళలకు ఆర్థిక స్వావలంబన..**
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మహిళలకు కూడా ఉపాధి కల్పించే రంగంగా మారింది. అనేక ఇళ్లలో కుట్టుమిషన్ ఏర్పాటు చేసుకుని మహిళలు ఆల్డి డ్రెస్‌లు, ఇతర వస్త్ర ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి పనిచేస్తూ సంపాదించిన మొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారు. ఈ ఆదాయం పిల్లల చదువులు, వివాహాలు, కుటుంబ అవసరాలు, ఇళ్ల నిర్మాణం వంటి వాటికి ఉపయోగపడుతోంది. మగవారితో సమానంగా మహిళలు కూడా ఆర్థికంగా కుటుంబానికి చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. ఇంటి పనులతో పాటు ఉపాధి రంగంలోనూ ముందంజ వేస్తున్న మహిళల పాత్ర సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో స్పష్టంగా కనిపిస్తోంది.

**మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు..**
ప్రపంచీకరణతో వస్తున్న మార్పులను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కూడా స్వాగతిస్తోంది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కొత్త డిజైన్లు, కొత్త రకాల క్లాత్ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయి. ముఖ్యంగా ఆల్డి, పెళ్లిళ్లు, గణేష్ ఉత్సవాలు వంటి వేడుకల్లో ఉపయోగించే వస్త్రాలకు డిమాండ్ పెరుగుతోంది. పని చేసే వారికి చేతినిండా పని ఉన్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో నైపుణ్యం కలిగిన వర్కర్ల కొరత కూడా కనిపిస్తోంది. ఉత్పత్తి సామర్థ్యం పెంచేందుకు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

**'నేత బజార్'తో మరింత ప్రయోజనం..**
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సరైన మార్కెట్ సౌకర్యాలు కల్పిస్తే ఉత్పత్తులకు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న 'నేత బజార్' కీలకంగా మారనుంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో తయారయ్యే వస్త్ర ఉత్పత్తులను ఒకే వేదికపై చూసే అవకాశం వ్యాపారులకు, వినియోగదారులకు లభించనుంది. ఎక్కడ ఏ రకమైన ఉత్పత్తులు తయారవుతున్నాయి, మార్కెట్లో ఎలాంటి కొత్త పోకడలు వస్తున్నాయి అనే విషయాలను తెలుసుకునేందుకు నేత బజార్ ఉపయోగపడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

'సిరిసిల్ల చీర' బ్రాండ్ కోసం ఎదురుచూపులు.. పోచంపల్లి, గద్వాల, నారాయణపేట చీరలు తమకంటూ ప్రత్యేక బ్రాండ్ గుర్తింపును సంపాదించుకున్నాయి. అదే విధంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కూడా 'సిరిసిల్ల చీర' పేరుతో ప్రత్యేక బ్రాండ్ ఉండాలనే ఆకాంక్ష స్థానికుల్లో ఉంది. ఇందిరమ్మ చీరల తయారీలో సిరిసిల్లకు మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు అదే తరహాలో నాణ్యమైన చీరలకు 'సిరిసిల్ల చీర' అనే ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు లభిస్తే పరిశ్రమకు మరింత మార్కెట్ విస్తరించే అవకాశం ఉందని నేత కార్మికులు, యజమానులు, వస్త్ర నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 'సిరిసిల్ల చీర' బ్రాండ్ కోసం ప్రభుత్వాలు గతంలోనూ ప్రయత్నాలు చేశాయి. ప్రస్తుతం కూడా పరిశ్రమ యజమానులు, కార్మికులు, వస్త్ర నిపుణులు కలిసి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, బ్రాండ్‌ను పూర్తిస్థాయిలో మార్కెట్లోకి తీసుకురావడంలో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

**భవిష్యత్తు పై ఆశలు..**
సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో కాటన్, పాప్లిన్‌తో పాటు ఫంక్షన్లకు ఉపయోగపడే వివిధ రకాల క్లాత్ ఉత్పత్తుల తయారీ వేగం పెరుగుతోంది. సరైన మార్కెటింగ్ సౌకర్యాలు, ఆధునిక సాంకేతికత, నైపుణ్య శిక్షణ, 'సిరిసిల్ల చీర'కు ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు లభిస్తే పరిశ్రమ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ప్రభుత్వం నేత బజార్ ఏర్పాట్లను వేగవంతం చేస్తే సిరిసిల్లతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల వస్త్ర ఉత్పత్తులకు ఒకే వేదిక లభించనుంది. ఇది వ్యాపారులకు, ఉత్పత్తిదారులకు, నేత కార్మికులకు, మహిళా కార్మికులకు కొత్త అవకాశాలను తీసుకురావడంతో పాటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను మరింత విస్తృత మార్కెట్‌కు తీసుకెళ్లే అవకాశం ఉంది.



# సీఈసీపై అక్టోబర్ 10న నిరసనకు పిలుపు..

**ఢిల్లీ :** ఇది సీజేపీ ఉద్యమం మాత్రమే కాదని, జెన్ జీ మరియు యువత నిరసన అని కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ అన్నారు. ప్లార్లమెంట్ స్ట్రీట్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలు, ఓటర్ల జాబితాలో యువత పేర్ల నమోదులో జరుగుతున్న లోపాలు యువతతో పాటు దేశ భవిష్యత్ పై ప్రభావం చూపుతాయని చెప్పారు. ఈ అంశాలపైనే దేశవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం అవుతోందని తెలిపారు. అక్టోబర్ 10వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టబోతున్నామని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టనున్నట్టు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ లో అధికార లేఖ సమర్పించినట్టు తెలిపారు. నిరసనకు సహకారం అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరినట్టు తెలిపారు. తాను హామీ పత్రం ఇవ్వడం ద్వారా అన్ని అధికారిక ప్రక్రియలను పూర్తి చేశామన్నారు. పోలీసులు సహకరిస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల హైజాకింగ్ జరిగిందని, జెన్ జీలను అసలు ఓటర్ లిస్టులో చేర్చలేదని ఆరోపించారు. ఇది చాలా పెద్ద నేరం అని అందుకే దేశంలో యువత అంతా బయటకు వస్తున్నారని చెప్పారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసేంత వరకు యువత రోడ్లపై నుండి వెళ్లరని హెచ్చరించారు. ఇది కాక్రోచ్ జనతా పార్టీ ప్రొటెస్ట్ కాదని, ఇది జెన్ జీ ప్రొటెస్ట్, యువత ప్రొటెస్ట్ అని చెప్పారు. తమ వెంట చాలా మంది యువత రాబోతున్నారని, ప్రొటెస్ట్ లో భారీ సంఖ్యలో పాల్గొనబోతున్నారని స్పష్టం చేశారు.

# 6 రాష్ట్రాల్లో 101 మంది అరెస్ట్..!




**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** సైబర్ నేరగాళ్లపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చరిత్రలోనే అతిపెద్ద ఆపరేషన్ చేపట్టింది. సైబర్ ఉగ్రవాదులకు, మోసగాళ్లకు మ్యూల్ (నకిలీ/ఇతర వ్యక్తిగత) బ్యాంక్ ఖాతాలు, కేవైసీ డాక్యుమెంట్లు సమకూరుస్తున్న ముఠాలపై రెండు వారాల పాటు ఈ ప్రత్యేక శోధన ఆపరేషన్ నిర్వహించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి వంటి 6 దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకేసారి దాడులు చేసిన బ్యూరో ప్రత్యేక బృందాలు మొత్తం 101 మంది నిందితులను అరెస్ట్ చేశాయి. అదుపులోకి తీసుకున్న వారిలో 83 మంది పురుషులు, 18 మంది మహిళలు ఉన్నారు. దేశవ్యాప్తంగా నమోదైన ఏకంగా 1,172 సైబర్ నేరాల కేసులతో ఈ నిందితులకు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో విద్యాధికులు, వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు ఉండటం గమనార్హం. టాటా క్యాపిటల్ ఉద్యోగి, మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారి, మాజీ జవాన్, ఒక సినీ నటుడు, ఫిలిం టెక్నాలజీ డిప్లొమా పూర్తి చేసిన యువకుడు, ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగి, మంజు గ్రూప్ మార్కెటింగ్ హెడ్, 6 ప్రధాన సెర్చింగ్, ఐటీ సంస్థల ఉద్యోగులు ఈ ముఠాలో భాగస్వాములుగా ఉంటూ మ్యూల్ ఖాతాలను విక్రయిస్తున్నట్లు ఆధారాలు లభించాయి. ఈ దాడుల్లో నిందితుల నుంచి భారీగా మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, చెక్ బుక్కులు, వైర్‌లెస్ పరికరాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీరికి దుబాయ్‌తో పాటు ఇతర విదేశీ సైబర్ నేరస్థుల నెట్‌వర్క్‌లతో కూడా లింకులు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. సంబంధిత రాష్ట్రాల స్థానిక కోర్టుల్లో హాజరుపరిచిన అనంతరం నిందితులను ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు.

# విచారణకు సుప్రీంకోర్టు సుముఖత

**ఢిల్లీ :** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్ల (ఈసీల) నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2023 చట్టం పై దాఖలైన పిటిషన్ల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన విస్తృత రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలా వద్దా అనే అంశంపై సెప్టెంబర్ 23న వెలువడిన 'భిన్న తీర్పు'ను (స్ప్లిట్ వర్డిక్ట్) రీకాల్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను పరిశీలించేందుకు అత్యున్నత న్యాయస్థానం సుముఖత వ్యక్తం చేసింది. పిటిషనర్ల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్ బుధవారం భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట ఈ అంశాన్ని ప్రస్తావించి, పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని అభ్యర్థించారు. పిటిషనర్ విజ్ఞప్తిపై సీజేఐ స్పందిస్తూ.. "మేము ఈ పిటిషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. గతంలో ఈ అంశాన్ని విచారించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం



చేసింది. ఈ సవాలును ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనమే తేల్చవచ్చని, విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని జస్టిస్ దీపాంకర్ దత్తా పేర్కొనగా.. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనమే దీనిపై విచారణ చేపట్టాలని జస్టిస్ సతీష్ చంద్ర శర్మ తీర్పునిచ్చారు. ఇద్దరు న్యాయమూర్తుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, తగిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ఈ వ్యవహారాన్ని ప్రధాన న్యాయమూర్తి పరిగణనలోకి పంపారు. తాజాగా ఆ స్ప్లిట్ తీర్పును రీకాల్ చేయాలన్న పిటిషన్‌ను సీజేఐ పరిశీలించనుండటంతో, ప్రధాన ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియపై న్యాయపరమైన నిర్ణయం ఎలా ఉండబోతోందనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# మోడీ 25 ఏళ్ల ప్రజా జీవితంపై ఏపీ కేబినెట్ తీర్మానం

**ఆంధ్రప్రదేశ్ :** ప్రధాని మోడీ 25ఏళ్ల ప్రజా జీవితంపై ఏపీ కేబినెట్ తీర్మానం చేసింది. ప్రభుత్వాధినేతగా ప్రజాసేవలో 25ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మెడీకి మంత్రివర్గం ఏకగ్రీవంగా అభినందనల తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టి చదివి వినిపించారు. మోడీ నాయకత్వం, క్రమశిక్షణపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. మోడీ నిజాయితీ, కమిట్మెంట్‌ను మంత్రులు అభినందించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మోడీ విధానాలను అధ్యయనం చేయాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. అనంతరం నారాలోకేష్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ప్రస్థానం దార్శనికతకు, నిర్ణయాత్మక నాయకత్వానికి ప్రతీక అని అన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై ఎంతో గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని సంపాదించుకుందని చెప్పారు. వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధన దిశగా మోడీ ఆలోచనా విధానం, దానిని అమలు చేసే తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ప్రధాని మోడీ ఇంకా ఎన్నో ఏళ్ల పాటు తన విలువైన సేవలను అందించాలని కోరుకున్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లబ్ధిదారుని కుటుంబానికి బీమా చెక్కు అందజేత



**గూడూరు, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** గూడూరు మండలం తాళ్లపాటి తండా గ్రామానికి చెందిన దారావత్ వీరన్న. 9 నెలల క్రితం 30 వేల రూపాయలు సంవత్సరం ప్రీమియంతో శ్రీరామ్ లైఫ్ పాలసీ తీసుకోవడం జరిగింది ఇటీవల దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన నామిని అయినా దారావత్ మౌనిక కు. తొమ్మిది లక్షల 89 684 రూపాయల చెక్కును గూడూరు మండలం మాజీ ఎంపీపీ నూనవత్ రమేష్ నాయక్. డీజీఎం సతీష్ చేతుల మీదుగా చెక్కు అందజేయడం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల 4500 చొప్పున పెన్షన్ 2039 ఆగస్టు వరకు ఇవ్వడం జరుగుతుందని ఈ భీమా మొత్తం రూపాయలు 1760000 అందించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో వరంగల్ జోనల్ మేనేజర్ సతీష్. డివిజన్ మేనేజర్ వినయ్. మహబూబాబాద్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శరత్ కుమార్. డి వో లు రమేష్. బాలు. సేల్స్ ఆఫీసర్ కొర్ర నవీన్. బిడియం రమేష్. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సొసైటీ భూమిలో కాంపౌండ్ తొలగింపుపై ఆగ్రహం

## బీహెచ్ఈఎల్ యాజమాన్యంపై మాజీ ఉద్యోగుల మండిపాటు.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**రామచంద్రపురం,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** బీహెచ్ఈఎల్ సంస్థలో 40 ఏళ్లపాటు పనిచేసిన ఉద్యోగులు తాము కొనుగోలు చేసుకున్న సొసైటీ భూమిలోని కాంపౌండ్‌ను బీహెచ్ఈఎల్ యాజమాన్యం తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. శ్రీ స్నేహ బీహెచ్ఈఎల్ ఎంప్లాయీస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన భూమిలో రెండు రోజుల క్రితం తప్పుడు సర్వే మ్యాప్, రిపోర్టు ఆధారంగా కాంపౌండ్‌ను తొలగించారని ఆరోపిస్తూ వారు విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.సొసైటీ పరిధిలోని సర్వే నంబర్ 900లో 30 గుంటలు, 137లో 10 గుంటలు, 198లో 19 గుంటలు, 151లో 2 ఎకరాల 12 గుంటలు కలిపి మొత్తం 3 ఎకరాల 31 గుంటల భూమి ఉందని తెలిపారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఎకరాకు రూ.90 లక్షల చొప్పున భూమిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.బీహెచ్ఈఎల్ సంస్థలో నాలుగు దశాబ్దాలపాటు సేవలందించిన ఉద్యోగులు తాము ప్లాట్లను కొనుగోలు చేసుకున్నామని, తమకు కేటాయించిన పరిధిలోనే ఉన్నామని స్పష్టం చేశారు. తాము ఎక్కడా భూమిని ఆక్రమించలేదని తెలిపారు. ప్రస్తుతం ప్లాట్లు తీసుకున్న వారిలో చాలామంది వృద్ధాప్యంతో నడవలేని పరిస్థితిలో ఉన్నారని, జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోవాలనే ఆశతో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు."బీహెచ్ఈఎల్ సంస్థలో 40 ఏళ్లు పనిచేసినందుకు మాకు ఇచ్చే గౌరవం ఇదేనా?" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భూమికి సంబంధించిన వివాదంపై కోర్టులో కేసు నడుస్తోందని, తమకు ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉన్నప్పటికీ బీహెచ్ఈఎల్ యాజమాన్యం కాంపౌండ్ తొలగించడం సరికాదని మండిపడ్డారు. ఈ-సర్వే రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వ, బీహెచ్ఈఎల్ అధికారులు, సంబంధిత రెవెన్యూ అధికారులను కోరారు. తమ భూమి హక్కులను కాపాడేందుకు చట్టపరంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.విలేకరుల సమావేశంలో సైలూ, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రావు, ఏవీ రాజు, నాగరాజు, నర్సయ్య, రామచంద్రన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



# 25 సంవత్సరాల ప్రజాసేవ దేశసేవకు అంకితం

**నల్లగొండ జిల్లా/ చింతపల్లి, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో "వికసిత్ భారత్ సంకల్ప సభ - సేవా జ్యోతి యాత్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవ, దేశాభివృద్ధి, వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పలుపునిచ్చారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, బీజేపీ నల్లగొండ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ జల్దా భాస్కర్, బీజేపీ మండల అధ్యక్షులు భరత్ వినోద్ చారి, నాగిళ్ల ఆంజనేయులు, నేనావత్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గూడూరులో రావణాసురవధ ప్రతిమ ప్రారంభం



**గూడూరు,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించే దసరా పండుగ రావణాసుర వద ప్రతిమను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. ఉప సర్పంచ్ చంటి స్వామి. హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పింగళి శ్రీనివాస్. కార్యదర్శి నల్ల తీగల మైపాల్. కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్. పంజరబోయిన శ్రీను. షాజహాన్. రాజేష్. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మయన్న. గ్రామ పెద్దలు దేశ్ నరేష్. దారం శ్రీను. వీరమల్లు. తదితరులు పాల్గొన్నారు.

# భూమి సర్వేను అడ్డుకున్న మాజీ సర్పంచ్ భాస్కర్‌గౌడ్.. అరెస్ట్





**అమీన్‌పూర్,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** సుల్తాన్‌పూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 314లో తమ కుటుంబానికి చెందిన 1.37 ఎకరాల పట్టా భూమి విషయంలో న్యాయం చేయాలని కోరుతూ టీఎస్ఐఐసీ మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఆయన కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.భూమి సర్వే నిర్వహించేందుకు అధికారులు అక్కడికి రావడంతో తమకు న్యాయం చేసిన తర్వాతే సర్వే చేపట్టాలని భాస్కర్‌గౌడ్ కోరారు. అయితే సర్వే ప్రక్రియ కొనసాగించడంతో ఆయన అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా సర్వే చేస్తున్నారని ఆయన ఆరోపించారు.సంబంధిత పత్రాల ప్రకారం.. సర్వే నంబర్ 314లోని 1.37 ఎకరాల భూమిని టీఎస్ఐఐసీ పారిశ్రామిక పార్కు కోసం సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. భూమికి బదులుగా టీఎస్ఐఐసీ పరిధిలో 2 ఎకరాల భూమిని మార్పిడి ప్రాతిపదికన కేటాయించే ప్రతిపాదన గతంలో పరిశీలనలో ఉన్నట్లు పత్రాల్లో ఉంది. ఈ వ్యవహారంపై భాస్కర్‌గౌడ్ తదితరులు హైకోర్టును కూడా ఆశ్రయించినట్లు అధికారిక లేఖల్లో పేర్కొన్నారు.సర్వేకు వ్యతిరేకంగా భాస్కర్‌గౌడ్ బైఠాయించడంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తానని, న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని తెలిపారు. ప్రభుత్వం, టీఎస్ఐఐసీ అధికారులు స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరారు.



# మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా విద్యాధికారి

**పెద్దపల్లి ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** సుల్తానాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 9వ తరగతి సమ్మేటివ్-1 బాహ్య మూల్యాంకన కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి ఏ. శారద పరిశీలించారు. ఈ సందర్భంగా మూల్యాంకన ప్రక్రియను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం అదే పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జరుగుతున్న సమ్మేటివ్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరుగుతున్న తీరును పరిశీలించిన ఆమె, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. బాహ్య మూల్యాంకన కేంద్రంలో ప్రతిరోజూ 322 పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా విద్యాధికారి వెంట పరీక్షల కమిషనర్ వి. హనుమంతు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, క్యాంప్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్ రెడ్డి, కె. లింగయ్య, తొమ్మిది మంది మూల్యాంకకులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# నేనావత్ ముకేష్, ఇస్లావత్ శ్రీరామ్ ల మృతి బాధాకరం

## దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**నల్లగొండ జిల్లా / చింతపల్లి, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** చింతపల్లి మండలం రొట్టిగడ్డ తండాకు చెందిన నేనావత్ ముకేష్, ఇస్లావత్ శ్రీరామ్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న రమావత్ రవీంద్ర కుమార్, మృతదేహాలకు నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చిన్న వయస్సులోనే ఇద్దరూ మృతి చెందడం వారి కుటుంబాలకు తీరని లోటు, అత్యంత బాధాకరమని రవీంద్ర కుమార్ అన్నారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ నేనావత్ రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు ఉన్నారు.

# కళాకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




**పెద్దపల్లి, ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆట, పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు.పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బుధవారం ఆయన మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో నిరుద్యోగ కళాకారులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. అలాంటి కళాకారులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరాహార దీక్షలు చేపట్టాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని సాంస్కృతిక సారథిలో 1,000 ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కళాకారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సీపీఐ పార్టీ తరఫున కళాకారుల పోరాటానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీపీఐ పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎం.డి. రజాక్, తుంగాని రాకేష్, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్ దబ్బేట పుష్పలత, రాష్ట్ర కల్చరల్ ఇన్‌చార్జ్ కలవేని రాణి, రాష్ట్ర ఆర్గనైజర్, తెలంగాణ ఉద్యమ కళాకారుడు కన్నూరి ఆంజనేయులు, తెలంగాణ ఉద్యమ కళాకారులు గాజుల రమేష్, దుబాసి శ్రీనివాస్, పులిపాక బానిష్, నిట్టూరు సరూప, బట్టల గీత, పెండెం కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభద్రులరా మీ ఓటును నమోదు చేసుకోండి



**వికారాబాద్ జిల్లా / చౌడాపూర్ మండల,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మహబూబ్నగర్ - రంగారెడ్డి -హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తున్నాయి కావున డిగ్రీ పాసైన వారందరూ విధిగా తమతమ ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి.అర్హత గల డిగ్రీ ఉత్తీర్ణులు మూడుసంవత్సరాల క్రితం (31 అక్టోబర్ 2023 లోపు) పాస్ అయితే ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చును గతంలో ఓటు వేసిన వారు కూడా మరల ఓటును విధిగా నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ను వినియోగించుకోవాలి డిగ్రీలు గలవారు 2026 నవంబర్ 06 తేదీ లోపు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరుచున్నాను జరగబోయే పట్టా భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు వేసి సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుచున్నాను.

# రితిక్ రెడ్డికి చౌడాపూర్ కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



**వికారాబాద్ జిల్లా / చౌడాపూర్ మండల,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** టీఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పరిగి ఎమ్మెల్యే శ్రీ రామ్మోహన్ రెడ్డి గారి తనయుడు, పీసీసీ మెంబర్ డాక్టర్ టి. రితీక్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా ఈరోజు శ్రీ పంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి కుల్కచర్ల,చౌడాపూర్ మండలాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎల్పటి అశోక్ కుమార్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్ర శేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి ,చౌడాపూర్ మండల ప్రధాన కార్యదర్శి బి. రాము, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య,బాలరాజ్,శ్రీను,పులప్ప,తదితరులు కార్యకర్తలు జన్మదిన వేడుకలు పాల్గొనడం జరిగింది.

# హర్మన్‌ప్రీత్, మంధాన మధ్య విభేదాలు..




భారత మహిళల క్రికెట్‌లో కెప్టెన్సీ మార్పు ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీకి రాజీనామా చేసిన తర్వాత స్మృతి మంధానకు జట్టు పగ్గాలు దక్కడం ఊహించిన పరిణామమే. అయితే ఈ మార్పు ఆలస్యంగా జరిగిందా?.. ఇంతకాలం హర్మన్‌ప్రీత్, మంధాన మధ్య కెప్టెన్సీ విషయంలో విభేదాలు ఉన్నాయా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. హర్మన్‌ప్రీత్ 2016లో భారత మహిళల జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించింది. దాదాపు దశాబ్దం పాటు జట్టుకు నాయకత్వం వహించిన ఆమె.. తాజాగా బీసీసీఐ నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకుంది. జపాన్‌లో జరిగిన 2026 ఆసియా క్రీడల్లో భారత్‌కు వరుసగా రెండోసారి స్వర్ణ పతకం అందించిన తర్వాత హర్మన్‌ప్రీత్ తన కెప్టెన్సీ ప్రయాణానికి ముగింపు పలికింది.

**10 వేలకు పైగా పరుగులు:**

హర్మన్‌ప్రీత్ కౌర్ స్థానంలో స్మృతి మంధానను కెప్టెన్‌గా ఎంపిక చేయడం ఊహించిందే. 2013లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన మంధాన.. ఇప్పటికే భారత క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా ఎదిగింది. మూడు ఫార్మాట్లలో కలిపి 10 వేలకు పైగా పరుగులు సాధించిన ఆమె.. ప్రస్తుతం భారత జట్టులో టాప్ బ్యాటర్లలో ఒకరిగా కొనసాగుతోంది. బ్యాటింగ్‌లో నైపుణ్యంతో పాటు ఇటీవల తన ఆటలో దూకుడును కూడా పెంచుకుంది. ఇన్ని రోజులు వైస్ కెప్టెన్‌గా ఉన్న మంధాన.. ఇప్పుడు కెప్టెన్ అయింది.

**సెలెక్టర్లపై అసంతృప్తితో మంధాన?:**

కెప్టెన్సీ విషయంలో స్మృతి మంధాన కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. గతేడాది స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచ కప్‌ను భారత్ గెలిచి ఐసీసీ ట్రోఫీ నిరీక్షణకు తెరదించినప్పటికీ.. కెప్టెన్సీలో ఎలాంటి మార్పు చేయకపోవడంపై ఆమెకు అసంతృప్తి ఉన్నట్లు కథనాలు పేర్కొంటున్నాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలోనూ తాను భారత జట్టుకు నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంధాన చెప్పడం ఈ చర్చకు మరింత బలం చేకూర్చింది. మరోవైపు ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన తర్వాత కూడా భారత్ పెద్ద టోర్నమెంట్లను గెలవడమే లక్ష్యంగా పెట్టుకోవాలని మంధాన పేర్కొంది.

**ముందుగానే సంకేతాలు:**

వన్డే ప్రపంచ కప్ విజయానికి ముందు, తర్వాత వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్‌లలో భారత్ ముందుగానే నిష్క్రమించడం జట్టు నాయకత్వంపై ప్రశ్నలు లేవనెత్తింది. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో కెప్టెన్సీ మార్పు అవసరమనే చర్చ మొదలైంది. అయితే సెలెక్టర్లు అప్పట్లో కెప్టెన్సీ మార్పుపై నిర్ణయం తీసుకోలేదు. చివరకు గువాహటిలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో హర్మన్‌ప్రీత్‌కు కెప్టెన్సీలో మార్పు అనివార్యమనే సంకేతాలు అందినట్లు తెలుస్తోంది. దీంతో ఆమె స్వయంగా కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

**హర్మన్‌ప్రీత్, మంధాన మధ్య విభేదాలా?:**

ఇదే సమయంలో హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన మధ్య కొంతకాలంగా సఖ్యత లేదనే వార్తలు చర్చనీయాంశంగా మారాయి. గతంలో ఇద్దరూ మంచి అనుబంధంతో ఉండేవారని, అయితే కెప్టెన్సీ అంశం క్రమంగా వారి మధ్య విభేదాలకు కారణమైనట్లు కథనాలు పేర్కొంటున్నాయి. 'కొంతకాలంగా ఇద్దరి అభిప్రాయాలు కలవడం లేదు. దాంతో డ్రెస్సింగ్ రూమ్‌లో అసౌకర్య వాతావరణం ఏర్పడింది' అని ఓ జట్టు వర్గం పేర్కొన్నట్లు సమాచారం. అయితే ఈ వ్యాఖ్యలపై హర్మన్‌ప్రీత్ లేదా మంధాన నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన వెలువడలేదు. ఈ ఏడాది జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో భారత్ ముందుగానే నిష్క్రమించిన తర్వాత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఇదే అంశంపై స్పందించింది. మంధానకు రెండు, మూడు సంవత్సరాల క్రితమే వన్డే కెప్టెన్సీ అప్పగించి ఉండాల్సిందని ఆమె అభిప్రాయపడింది. స్మృతి ఇప్పటికీ వన్డే, టెస్టు కెప్టెన్‌గా కొనసాగవచ్చని.. టీ20 కెప్టెన్సీని షెఫాలీ వర్మ వంటి యువ ఆటగాళ్లకు అప్పగించవచ్చని మిథాలీ సూచించింది.

**గతంలోనూ కెప్టెన్సీ మార్పు వివాదమే:**

భారత మహిళల జట్టులో కెప్టెన్సీ మార్పు వివాదం ఇదే మొదటిసారి కాదు. 2022 ప్రపంచకప్ తర్వాత మిథాలీ రాజ్ నుంచి వన్డే కెప్టెన్సీ బాధ్యతలను హర్మన్‌ప్రీత్ కౌర్ స్వీకరించిన సమయంలోనూ ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల మధ్య సంబంధాలు అంతగా సానుకూలంగా లేవనే చర్చ జరిగింది. ఆ సమయంలో జట్టులో వర్గ విభేదాలు ఏర్పడ్డాయనే వార్తలు కూడా వచ్చాయి. ఇప్పుడు హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పటికీ.. ఆమె క్రీడాకారిణిగా మరో రెండు, మూడు సంవత్సరాలు కొనసాగాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కొత్త కెప్టెన్ మంధానతో కలిసి ఆమె ఎలా ముందుకు సాగుతుందనేది ఆసక్తికరంగా మారింది. గత విభేదాలను పక్కనపెట్టి జట్టు ప్రయోజనాల కోసం ఇద్దరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

**బ్యాటర్‌గా హర్మన్‌ప్రీత్‌పై బాధ్యతలు:**

ఇక బ్యాటర్‌గా హర్మన్‌ప్రీత్‌పై బాధ్యతలు కూడా పెరగనున్నాయి. ఇటీవల ఆసియా కప్, ఆసియా క్రీడల్లో భారత్ ఆధిపత్యం ప్రదర్శించినప్పటికీ.. హర్మన్‌ప్రీత్ వ్యక్తిగతంగా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఇపుడు కెప్టెన్సీ ఒత్తిడి లేకపోవడంతో పూర్తి స్థాయి బ్యాటర్‌గా ఆమెపై అంచనాలు మరింత పెరగనున్నాయి. ఆ అంచనాలను అందుకోవాలంటే హర్మన్‌ప్రీత్ తన బ్యాటింగ్‌లో మళ్లీ పుంజుకోవాల్సిన అవసరం ఉంది. మొత్తంగా మంధానకు కెప్టెన్సీ దక్కడం భారత మహిళల క్రికెట్‌లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. అయితే హర్మన్‌ప్రీత్‌తో ఆమెకు నిజంగానే విభేదాలు ఉంటే.. కొత్త కెప్టెన్‌గా మంధాన ఆ పరిస్థితిని ఎలా అధిగమిస్తుంది? అనేది రానున్న రోజుల్లో ఆసక్తికరంగా మారనుంది.

## యువ ఆటగాళ్ల జీవితాలను నాశనం చేస్తున్నావ్..!



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గంభీర్ నేతృత్వంలోని టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయాల వల్ల యువ ఆటగాళ్ల జీవితాలు, కెరీర్లు నాశనం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను భారత్ 2-1తో గెలుచుకున్నప్పటికీ, జట్టు బలహీనతలు బయటపడటంతో పాటు ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ జరిగిందని తన యూట్యూబ్ ఛానెల్‌లో విమర్శించారు. మూడో వన్డేలో 352 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోవడాన్ని తప్పుబట్టిన కైఫ్, యువ ఆటగాళ్లకు వరుస అవకాశాలు ఇవ్వకపోవడమే ప్రధాన సమస్య అని చెప్పారు. రెండో వన్డే ద్వారా అరంగేట్రం చేసిన యువ పేసర్ అకీబ్ నబీ (8.5 ఓవర్లలో 84 పరుగులు)కి ఒక్క మ్యాచ్‌లోనే అవకాశం ఇచ్చి వెంటనే పక్కనపెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. అతని స్థానంలో వచ్చిన అన్షుల్ కాంబోజ్ (10 ఓవర్లలో 82 పరుగులు) కూడా పరుగులు ఇచ్చుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఒక మ్యాచ్ చూసి పక్కనపెడితే ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందని, సరైన బ్యాకప్ బౌలర్లు లేకపోవడం మున్ముందు పెద్ద నష్టానికి దారితీస్తుందని హెచ్చరించారు. అలాగే నితీష్ రెడ్డికి ఒక్క మ్యాచ్‌లోనే కొత్త బంతి ఇచ్చి ఆ తర్వాత ప్లాన్ మార్చేయడం, స్లో ఓవర్ రేట్ కారణంగా చివరి ఓవర్లలో ఫీల్డింగ్ పరిమితులతో ఇబ్బంది పడటం జట్టు ప్రణాళికారాహిత్యాన్ని చూపుతున్నాయన్నారు. ఈ పరిస్థితులు యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు నష్టం చేకూరుస్తున్నాయని, ప్రపంచకప్‌కు తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో అనుభవం లేని బౌలింగ్ దళంతో గిల్ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. కోహ్లీ, రోహిత్, గిల్, కేఎల్ రాహుల్ సెంచరీలు చేయడం సాధారణ విషయమని, దానివల్ల కొత్తగా ఒరిగేదేమీ లేదని వ్యాఖ్యానించారు. కుల్దీప్ యాదవ్‌కు గతంలో తగిన అవకాశాలు ఇవ్వలేదని, ఈ సిరీస్ వల్ల ఉన్నవాడు ధనవంతుడవ్వడం, లేనివాడు పేదవాడవ్వడం లాంటి పరిస్థితి దాపురించిందని ఎద్దేవా చేశారు. ఏ రకంగా చూసినా ఈ సిరీస్ నుంచి భారత్‌కు ఒక్క సానుకూల అంశం కూడా లభించలేదని కైఫ్ స్పష్టం చేశారు.

## తొలి టీ20లో భారత్ అపూర్వ విజయం



**భారత్ - వెస్టిండీస్ జట్ల మధ్య లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయ్ స్టేడియం వేదికగా జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత జట్టు 8 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. వెస్టిండీస్ నిర్దేశించిన లక్ష్యాన్ని సమర్థవంతంగా ఛేదించిన టీమిండియా, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 తేడాతో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే, అంతకు ముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత జట్టు నిర్ణయానికి తగ్గట్టుగానే బౌలర్లు ఆరంభంలోనే ఒత్తిడి తెచ్చారు. వెస్టిండీస్ జట్టు ప్రారంభంలో తడబడినప్పటికీ, మిడిలార్డర్ బ్యాటర్లు పుంజుకున్నారు. విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ 37 బంతుల్లో 52 పరుగులు, షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ 34 బంతుల్లో 56 పరుగులు అర్ధ శతకాలతో రాణించి జట్టు స్కోరును గౌరవప్రదమైన 171 పరుగులకు చేర్చారు.**

**లక్ష్య ఛేదనలో కెప్టెన్ అయ్యర్ సెంచరీ..**

**భారత బౌలింగ్ విభాగంలో అరంగేట్ర ఆటగాడు నమన్ ధీర్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. కేవలం 31 పరుగులు మాత్రమే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టి విండీస్ పతనంలో ప్రధాన పాత్ర పోషించాడు. అతనికి తోడుగా కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. ఇక 172 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా బ్యాటర్లు ఆరంభంలో కాస్త తడబడినప్పటికీ, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ సెంచరీతో కదంతొక్కాడు. కేవలం 43 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. అతడికి అభిషేక్ శర్మ (21) ఇషాన్ కిషన్ (37) పరుగులతో తమదైన శైలిలో బ్యాటింగ్ చేసి భారత్‌ను సునాయసంగా విజయతీరాలకు చేర్చారు.**

# బిజినెస్




## సామాన్యులకు ఆర్బీఐ షాక్..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య పరపతి విధాన కమిటీ సామాన్య రుణగ్రహీతలకు ఊహించని షాక్ ఇచ్చింది. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజుల పాటు జరిగిన ఎంపీసీ ద్వైమాసిక సమీక్షా సమావేశ నిర్ణయాలను బుధవారం ఉదయం వెల్లడించారు. మార్కెట్ వర్గాల అంచనాలకు అనుగుణంగా కీలక పాలసీ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచుతూ కమిటీ ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పటివరకు 5.25 శాతంగా ఉన్న రెపో రేటు ఒక్కసారిగా 5.5 శాతానికి పెరిగింది. దేశంలో ఆహార, సేవా రంగాల్లో పెరుగుతున్న ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అంతర్జాతీయ ముడిచమురు మార్కెట్లో అస్థిరతలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువపై పడుతున్న ప్రభావాన్ని అడ్డుకునేందుకే వడ్డీ రేట్ల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ స్పష్టం చేసింది. రెపో రేటు పెంపు ప్రభావం నేరుగా బ్యాంకింగ్ వ్యవస్థపై పడనుంది. బ్యాంకులు ఆర్బీఐ నుంచి తీసుకునే రుణాలపై వడ్డీ పెరగనుండటంతో.. వాణిజ్య బ్యాంకులు కూడా తమ లెండింగ్ రేట్లను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఫలితంగా ఇప్పటికే ఇళ్ల రుణాలు, వ్యక్తిగత, వాహన రుణాలు తీసుకున్న సామాన్యుల నెలవారీ ఈఎంఐల భారం మరింత పెరగనుంది. అలాగే కొత్తగా రుణాలు తీసుకోవాలనుకునే వారికి వడ్డీ రేట్లు ప్రియం కానున్నాయి. అయితే, మరోవైపు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసుకునే డిపాజిటర్లకు, సీనియర్ సిటిజన్లకు మాత్రం వడ్డీ రేట్లు పెరిగి స్వల్ప ఊరట లభించనుంది. పండుగల సీజన్ ముంగిట ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచడం రియల్ ఎస్టేట్, ఆటోమొబైల్ రంగాలపై ఒకింత ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## గ్యాస్ సిలిండర్ ధరలు



ఈ నెల(అక్టోబర్ మొదటి వారంలో) కేంద్ర ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు స్వల్పంగా పెంచిన విషయం తెలసిందే. దీంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.2,996గా ఉంది. గృహ వినియోగ ఎల్‌పీజీ ధరలో ఎలాంటి మార్పు నమోదు కాలేదు. ఈ రోజు అక్టోబర్ 7 వ తేది రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

**తెలంగాణ**

హైదరాబాద్ : రూ.994.00
వరంగల్ : రూ.1013.00

**ఆంధ్రప్రదేశ్**

విశాఖపట్నం : రూ.950.00
విజయవాడ : రూ.966.50
గుంటూరు : రూ.966.50

## పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలు




ఈ రోజు(అక్టోబర్ 7 ) పెట్రోల్, డీజిల్ ధరల్లో అక్కడక్కడా స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ప్రస్తుతం పెట్రోల్ ధర లీటరుకు రూ.115.69గా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఈ రోజు పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**నేటి పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలు..**

హైదరాబాద్
లీటర్ పెట్రోల్ ధర: రూ.115.69
లీటర్ డీజిల్ ధర రూ.103.82
సీఎన్‌జీ ధర:రూ.109.00

వరంగల్
లీటర్ పెట్రోల్ ధర: రూ.116.15
లీటర్ డీజిల్ ధర రూ.104.05
సీఎన్‌జీ ధర:రూ.110.00

విశాఖపట్నం
లీటర్ పెట్రోల్ ధర: రూ.116.39
లీటర్ డీజిల్ ధర రూ.104.11
సీఎన్‌జీ ధర:రూ.99.80

విజయవాడ
లీటర్ పెట్రోల్ ధర: రూ.117.25
లీటర్ డీజిల్ ధర రూ.104.96
సీఎన్‌జీ ధర:రూ.103.00

## చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఈక్విటీ బూస్ట్



దేశీయ తయారీ రంగానికి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎస్ఎంఈలకు) ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన రూ.10,000 కోట్ల 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్' కేటాయింపునకు కేంద్ర మంత్రివర్గం మంగళవారం తుది ఆమోదం తెలిపింది. ఈ నిధిని 'ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్' (ఏఐఎఫ్) రూపంలో ఏర్పాటు చేసి, వృద్ధి దశలో ఉన్న పరిశ్రమలకు నేరుగా ఈక్విటీ పెట్టుబడులను అందజేస్తారు.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న చాలా నిధులు కేవలం ప్రారంభ దశ స్టార్టప్‌లు, మైక్రో సంస్థలకే సరిపోతున్నాయి. కానీ ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తూ వ్యాపారాన్ని మరింత విస్తరించుకోవాలని, సరికొత్త సాంకేతికతను అందుకోవాలని, అంతర్జాతీయంగా కొత్త కంపెనీలను కొనుగోలు చేయాలని భావిస్తున్న సంస్థలకు అవసరమైన దీర్ఘకాలిక మూలధనాన్ని అందించడమే ఈ ఫండ్ ప్రధాన లక్ష్యం. ఈ కేటాయింపుల్లో సింహభాగం తయారీ రంగంలో ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలకే అందుతుంది. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లోని పారిశ్రామిక క్లస్టర్లలో నడుస్తున్న పరిశ్రమలను పరిగణనలోకి తీసుకుంటారు. చిన్న నగరాల్లోని క్లస్టర్లలో ఈ పెట్టుబడులు రావడం వల్ల స్థానిక సప్లై చైన్‌లు బలపడటమే కాకుండా కొత్త ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పరిశ్రమల ఉత్పాదకతను పెంచడం, ఎగుమతులను వేగవంతం చేయడం, భారతీయ ఎస్ఎంఈలకు ప్రపంచ సప్లై చైన్‌లలో విలీనం చేయడం ద్వారా దేశీయ ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



## గోల్డ్ రేట్స్.. మళ్లీ పెరిగాయిగా..

బంగారం ధరలు అంచనాలకు అందని రీతిలో మార్పులకు లోనవుతున్నాయి. ఈ వారం మొదట్లో స్థిరంగా ఉన్న ధరలు తాజాగా మళ్లీ పెరిగాయి. దేశంలో మేలిమి బంగారం ధర రూ.1000 మేర పెరిగి మరోసారి రూ.1.5 లక్షల మార్కును దాటింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేటి (అక్టోబర్ 7 వ తేది) ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,230గా ఉంది. ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,37,710కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.2,44,900గా ఉంది.

# 'సిగ్మా' జర్నీ మరువలేనిదిగా మారుతోంది..




యంగ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా 'సిగ్మా'తో కోలీవుడ్ ఇండస్ట్రీకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించగా.. సందీప్ కిషన్ హీరోగా, జాసన్ సంజయ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ అడ్వెంచర్ డ్రామా అక్టోబర్2న విడుదలై బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా అబ్దుల్లా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. దర్శకుడు జాసన్ సంజయ్‌తో కలిసి పనిచేయడం నిజంగా ఒక అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఫరియా తెలిపారు. తాను ఏం తెరకెక్కించాలనుకుంటున్నాడనే దానిపై ఆయనకు ఎంతో స్పష్టత, ఆత్మవిశ్వాసం ఉన్నాయని, అదే ఉత్సాహం తమ అందరిలోనూ జోష్ నింపిందని ఆమె చెప్పారు. మేమందరం కలిసి ఈ ప్రాజెక్ట్‌ను చాలా ఆస్వాదిస్తూ చేశామని తెలిపారు. 'సిగ్మా'తో తన తమిళ ప్రయాణాన్ని ప్రారంభించడం అద్భుతమైన అనుభవంగా ఫరియా పేర్కొన్నారు. సినిమాను థియేటర్లలో చూస్తూ, ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణను గమనిస్తుంటే ఈ జర్నీ మరింత మరువలేనిదిగా మారుతోందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో భాగం కావడం, ఆడియెన్స్ నుంచి అద్భుతమైన ఆదరణ పొందడం చాలా ఆనందంగా ఉందని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# వినోదం ఫన్నీగా రెట్టింపు కానుంది..




యువతను విపరీతంగా ఆకట్టుకుని 2018లో బాక్సాఫీసు వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన 'హుషారు' సినిమా వచ్చి ఎనిమిదేళ్లు అవుతుండగా, తాజాగా మేకర్స్ దీనికి సీక్వెల్ ప్రకటించి అందరినీ సర్‌ప్రైజ్ చేశారు. 'హుషారు-2' టైటిల్‌తో రాబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను మొదటి భాగాన్ని తెరకెక్కించిన శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వంలోనే రూపొందిస్తున్నారు. ఇక ఇందులో రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి అంథోని, దినేష్ తేజ్, శశిధర్, విధి యాదవ్, అభిజ్ఞ, రజయ్ రోవన్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. కేవ్ మ్యాన్ స్టోరీస్, హెచ్‌కె ఫిల్మ్స్, కలియుగ వారధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేస్తోంది.మొదటి భాగంలో స్నేహితులు ఐదుగురు కలిసి 'కబూమ్' అనే బీరును తయారు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సీక్వెల్‌కు సంబంధించి వదిలిన పోస్టర్‌లో అదే బీరు ట్రక్కును చూపించారు. ఆ ట్రక్కును కొంతమంది రెండు వైపులా తాడుతో బలంగా లాగుతుండగా, ఆ తాడు పాములా కనిపిస్తోంది. ఆ పాము మధ్యలో స్నేహితులు చిక్కుకుని భయపడుతున్నట్లుగా పోస్టర్ డిజైన్ చేశారు. ట్రక్కు కింద తాబేలు, కొంచెం దూరంలో బంగారు నగలతో ఉన్న పెట్టె, వెనుక ఒక ఫ్యాక్టరీ ఉండటం ఆసక్తికరంగా ఉంది. సరిగ్గా దేవతలు, రాక్షసులు కలిసి అమృత మథనం చేసిన మైథలాజికల్ కాన్సెప్ట్‌ను ఈ పోస్టర్‌లో ఫన్నీగా డిజైన్ చేశారు. రెట్టింపు ఫన్, డబుల్ మ్యాడ్‌నెస్‌తో నాన్‌స్టాప్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'హుషారు 2' రాబోతోందని చిత్ర బృందం ప్రకటనతో స్పష్టం చేసింది.

# కొత్తపార్టీ పేరు ఏంటంటే?



తమిళ స్టార్ హీరో ధనుష్ రాజకీయాల్లోకి రాబోతున్నారంటూ కోలీవుడ్‌లో పెద్దఎత్తున వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆయన తమిళగ ఎళుచ్చి కళగం (తమిళనాడు పురోగమన పార్టీ) పేరుతో పార్టీ పేరును ఈసీ వద్ద రిజిస్టర్ చేయించారని కూడా ప్రచారం జరుగుతోంది. త్వరలోనే దీనిపై ధనుష్ నుండి అధికారిక ప్రకటన వస్తుందని టాక్ వినిపిస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ధనుష్ పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నారని.. తన మామ సూపర్ స్టార్ రజినీకాంత్ మద్దతు కూడా కోరినట్టు తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ధనుష్ తన అభిమాన సంఘాలతో సమావేశాలు నిర్వహించడం, సంఘాలను బలోపేతం చేయడంతో ఈ వార్తలు మరింత హాట్ టాపిక్ గా మారాయి. అభిమాన సంఘాలను సేవా కార్యక్రమాలవైపు మళ్లించడం కూడా అనుమానాలకు దారితీస్తోంది.మంలో ధనుష్ పొలిటికల్ ఎంట్రీపై అనేక వార్తలు వస్తున్నప్పటికీ ఆయన నుండి ఎలాంటి స్పందన రాలేదు. ఇక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమిళ స్టార్ విజయ్ తన టీవీకే తరపున పోటీ చేసి విజయ దుందుబీ మోగించిన సంగతి తెలిసిందే. విజయ్ గెలుపుతోనే రాజకీయాలపై ఆసక్తి ఉన్న స్టార్స్ సైతం ఆ దిశగా ఇప్పటి నుండే పావులు కదుపుతున్నారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ ధనుష్ నిజంగా ఎంట్రీ ఇస్తే మామ రజినీకాంత్ తీర్చలేని కోరిక అల్లుడు ధనుష్ ద్వారా తీరుతుందని సైతం అభిమానులు భావిస్తున్నారట.

# నెలరోజులకే ఓటీటీలోకి వచ్చేస్తున్న 'మారెమ్మ'..



మాస్ మహారాజా రవితేజ కుటుంబం నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన మాధవ్ తొలి సినిమా 'మారెమ్మ'. రవితేజ తమ్ముడి కొడుకుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మాధవ్.. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మంచాల నాగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మయూర్ రెడ్డి బండారు నిర్మించగా, ఇందులో మాధవ్‌కు జోడీగా దీపా బాలు నటించారు. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 10న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. దీంతో అనుకున్నదానికంటే త్వరగానే ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. సినిమా విడుదలైన నెల రోజులకే ఓటీటీలోకి వస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ మేరకు ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 9 నుంచి 'మారెమ్మ' సినిమా అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఈ రూరల్ యాక్షన్ చిత్రాన్ని ఓటీటీలో చూసేందుకు సిద్ధమవుతున్నారు.




# జైలర్ 2 సెన్సార్ కంప్లీట్..

సూపర్‌స్టార్ రజనీకాంత్, నెల్సన్ దిలీప్‌కుమార్ కలయికలో రాబోతున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'జైలర్ 2'. సన్ పిచ్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. జైలర్ వరల్డ్ వైడ్ గా బ్లాక్ బస్టర్ టాక్ తో పాటు భారీ వసూళ్ల రాబట్టి రజనీ మాస్ పవర్ ఏంటో చూపించింది. ఇప్పుడు సీక్వెల్ గా వస్తున్న జైలర్ 2 మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాసేందుకు సిద్ధమవుతోంది. తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ పై కాస్త మిశ్రమ స్పందన ఉన్నప్పటికీ నెల్సన్ మ్యాజిక్ రజినీ స్టార్ పవర్ కలిసి మ్యాజిక్ జరుగుతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు.ఈనెల 15న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానున్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'U/A' సర్టిఫికేట్‌ను కేటాయించింది. అలాగే సినిమా రన్‌టైమ్ 2 గంటల 45 నిమిషాలుగా లాక్ అయింది. రజనీకాంత్ మాస్ మేనియా, నెల్సన్ మార్క్ డార్క్ హ్యూమర్, అనిరుధ్ బ్లాక్‌బస్టర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కలగలిపిన పక్కా కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపుదిద్దుకుంది. 'కూలీ' సినిమా 'A' సర్టిఫికేట్ సాధించడం వల్ల కలెక్షన్ల పరంగా కొంత మేర నష్టపోయినప్పటికీ, 'జైలర్ 2' చిత్రం కుటుంబ ప్రేక్షకులందరూ చూసేలా 'U/A' తో రావడంతో బాక్సాఫీస్ దగ్గర పెద్ద 'సంభవం' సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు ఈ శనివారం రోజున విడుదల కానున్న రజనీకాంత్ ప్రత్యేక ఇంటర్వ్యూతో సినిమాపై ఉన్న హైప్ మరింత పీక్స్‌కు చేరనుంది. ఈ ఇంటర్వ్యూలో థలైవర్ తనదైన శైలిలో అందించే లైఫ్ లెసన్స్, సరదా ముచ్చట్లు అభిమానులను అలరించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# మహిళలను బలిచేయకుండా నవ్వించలేరా..




కేవలం కామెడీ సినిమాలు తక్కువగా వస్తున్నాయని మాత్రమే కాకుండా, అసలు మహిళా పాత్రలను రాసే విధానమే సరిగ్గా లేదని స్పష్టం చేశారు.చాలా మూవీస్‌లో అమ్మాయిలను సొంత వ్యక్తిత్వం ఉన్న పాత్రలుగా చూపించకుండా, కేవలం జోకులు వేయడానికి లేదా ఇతరులు నవ్వుకోవడానికి మాత్రమే వాడుకుంటున్నారని అన్నారు. కేవలం అందం మీద, ఇబ్బంది పెట్టే అంశాల మీద జోకులు వేయడమే కామెడీ అనుకుంటున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా మహిళలను ప్రతిదానికీ బలి చేయకుండా కూడా చక్కటి కామెడీ చేయవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ట్రెండ్ మారిపోయి కేవలం థ్రిల్లర్లు, భయపెట్టే డార్క్ సినిమాలే ఎక్కువగా వస్తున్నాయని, హీరోయిన్లకు ఎలాంటి ప్రయోగాలు చేసే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఫాతిమా చెప్పారు. 90ల కాలంలో విద్యాబాలన్, జూహీ చావ్లా, మాధురి దీక్షిత్, ప్రీతి జింటా వంటి నటీమణులు తమకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తుచేశారు.

# ఊహించని ట్విస్టులతో రాబోతున్న 'ది ట్రైటర్స్'..




టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా హోస్ట్‌గా వ్యవహరిస్తున్న రియాలిటీ షో 'ది ట్రైటర్స్'. ఈ షో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వేదికగా అక్టోబర్ 15 నుంచి ఈ షో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'మోసం, మారుతున్న స్నేహాలు, ఊహించని ట్విస్టులతో 'ది ట్రైటర్స్' రాబోతోంది. అత్యంత దారుణమైన ద్రోహానికి రంగం సిద్ధమైంది' అంటూ ఓ ఆసక్తికరమైన ట్రైలర్‌ను కూడా విడుదల చేసింది. ఇక ఈ రియాలిటీ షోలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 20 మంది కంటెస్టెంట్లుగా పాల్గొనబోతున్నారు. చిన్మయి, హర్షవర్ధన్, ప్రగతి, శ్రీదేవి, నిఖిల్, విద్యు రామన్, విష్ణు ఓయ్, శ్రావ్య, మేఘనాథ్, మౌనీషా, స్వీకర్ ఆగస్త్రి, ఆశికా, వర్షా డిసౌజా, ప్రణవ్ అలియాస్ అభినవకవి, వర్ధన్, రహత్, గౌరవ్, సాయి రోనక్, పుష్పాల ధనుంజయ్, ఫల్గుణి ఇందులో సందడి చేయనున్నారు. షోలో కొందరు ట్రైటర్స్‌గా.. మరికొందరు ఇన్నోసెంట్స్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తమ మధ్య దాగి ఉన్న ట్రైటర్స్‌ను ఇన్నోసెంట్స్ గురించాలి. ట్రైలర్‌లో కంటెస్టెంట్ల మధ్య అనుమానాలు, వాగ్వాదాలు, ఉత్కంఠభరితమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసలు ట్విస్టులను మాత్రం బయటపెట్టకుండా.. ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించారు. ఊహించని మలుపులతో సాగే ఈ రియాలిటీ షో కోసం అంతా ఎదురుచూస్తున్నారు.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**